
'పెద్దకథ' ప్రారంభం!

# పెన్ ఫ్రెండ్

**టి. యస్. ఎ. కృష్ణమూర్తి**



**దూరం నుండి కూతపెడ్తూ వస్తున్న రైలుబండి చేస్తున్న శబ్దాల వల్ల నా నిద్రమత్తు వదిలిపోయింది.**

మంచంమీద లేచికూర్చుని "కరాగ్రే వసతే లక్ష్మి, కరమధ్యే సరస్వతి, కరమూలేతు గోవిందః! అని మనసులోనే అనుకుని అరచేతిని చూసుకుని మంచం ప్రక్కనేవున్న కిటికీ రెక్కలు తెరిచాను.

దూరంగా డబుల్‌లైన్ రైలు రోడ్డు కన్పిస్తోంది. కొంచెం దూరంలో వస్తున్న రైలు తాలూకు గుప్పగుప్ప మనే శబ్దాలూ, కూతలూ స్పష్టంగా విన్పిస్తున్నాయి. చీకటి తెరలు తొలగిపోతూ వెలుగు రేఖలు పొడచూపు తున్న మసక వెలుతురులో అందంగా సాగిపోయింది బొగ్గు ఇంజను కలిగివున్న ప్యాసింజరు రైలుబండి కొన్ని నిముషాలలో.

ఉదయాన్నే నిద్రలేవగానే ఈ రైలు బండిని చూస్తే నా మనసంతా ప్రశాంతంగా, ఉల్లాసంగా తయారవుతుంది, రోజంతా ఉత్సాహంగా వుంటుంది. ఆ రైలు ఏ రోజైనా చాలా ఆలస్యంగా రావడం జరిగినా, లేదా దాని బదులు ఏ డీజలు ఇంజను కలిగిన రైలో, ఎలక్ట్రిక్ ఇంజను కలిగిన రైలో ఆ సమయంలో రావడం జరిగినా నాకు ఏదో పోగొట్టుకున్నట్లు అయిపోయి చెడ్డ చిరాకు కూడా కలుగుతుంది. నాకు చిన్నతనం నుండీ కూడా బొగ్గుబళ్ళు అంటే మహా ఇష్టం. ఆ ఇష్టం ఎలా ఏర్పడిందో, ఎలా వృద్ధి అయిందో సరిగ్గా జ్ఞాపకంలేదు. బొగ్గు ఇంజనును చూస్తే ఆప్తమిత్రుణ్ని చూసినంత ఆనందం కలుగుతుంది నాకు. అయితే ఈ ఫీలింగ్ నాకు డీజల్, ఎలక్ట్రిక్ ఇంజన్లను చూస్తే కలుగదు.

సుప్రభాత సమయంలో అందమైన ప్రకృతిమధ్య సాగిపోయే ఈ రైలుబండిని ప్రతిరోజూ చూసి అవ్యక్తమైన ఆనందాన్ని అనుభవించడం కోసమే నేను ఊరికి మరీ దూరంగా వెల్లూరు రోడ్డులో ప్రక్కగా ఉన్న ఈ వంటరి మేడమీద గదిలో నివసిస్తున్నాను మూడుసంవత్సరాలుగా, నా మిత్రుడు శంకరంతో పాటు. ఈ గది కన్నా సౌకర్యాలు ఎక్కువకలిగి ఊర్లోనే మా ఆఫీసుకు దగ్గరగా ఎన్నో గదులు ఖాళీ అయినా నేను ఈ గదిని వదిలిపెట్టలేదు.

రైలు వెళ్ళిపోయాక కొన్ని నిముషాల పాటు రైలు లైన్లనూ, అవతలివైపు పచ్చటి పొలాలనూ, ఇంకాదూరంలో గుబురుగా కన్పిస్తున్న చెట్ల గుంపులనూ, వాటి అవతల దూరంగా వున్న గుట్టలనూ, కొండలనూ చూస్తూ కూర్చున్నాను.

"ఏవరి పిచ్చి వారికానందం"

అన్నాడు శంకరం.

నేను ప్రకృతినిచూడ్డం మానేసి వెనక్కితిరిగి చూశాను.

శంకరం తన మంచం మీద కూర్చుని టేబిలులైటు మంచంమీదే ఉంచుకుని ఏదో వ్రాసుకుంటున్నాడు.

ఉదయాన్నే ఏదో వ్రాసుకునేవాడు నాను కోక నన్ను పరిహసించిన

ఇంతవరకు
తెలుగు తెర
ఎరుగని
ప్రేమకథ!...

ప్రేమబిందు కలర్
దర్శకత్వం: ప్రసాద్
సంగీతం: ఇళయరాజా
V.C. గుణశేఖర్
VAANI KRISHNA ADS ఆంధ్ర: విజేత పిక్చర్స్

వివాహాది శుభ కార్యములకు-
విందు భోజనములకు,
ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.
నమ్మకమైన
పాత బియ్యం
పరి శుభ్రముగా బాగు చేయబడినది.
శ్రీ విజయ రైస్ కంపెనీ
గవర్నరుపేట - విజయవాడ-2
ఫోన్ చేసిన వెంటనే హోమ్‌డెలివరీ చేయబడును
ఫోన్: 73704



నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జి నందు ఉ. 8 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద క్లినిక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పామర్రు రోడ్డు, గుడివాడ-521301.
ఫోన్స్: 522 & 540

# పెన్ ఫ్రెండ్

శంకరాన్ని నేనేమీ అనలేదు. చిన్నగా నవ్వుకుని మంచం దిగాను.

నేను గది వెనుక డాబాలో గెడ్డం గీక్కొని, పండ్లు తోముకుని, స్నానం కూడా చేసి వచ్చాక కూడా శంకరం అలాగే వ్రాసుకుంటూ కూర్చుని వున్నాడు మంచంమీదే. అతనిలో అంత ఓపిక చాల అరుదు.

"ఏమిట్రా, అంత సీరియస్‌గా వ్రాస్తున్నావు?" అని అడిగాను.

"ఆ మధ్య పరిచయం అయిన 'పెన్ ఫ్రెండ్'కి ఉత్తరం వ్రాస్తున్నాను" అన్నాడు శంకరం.

శంకరం హాబీలలో ముఖ్యమైనది పెన్ ఫ్రెండ్‌షిప్. అయితే అతను ఆడవాళ్లతో తప్ప పెన్ ఫ్రెండ్‌షిప్ చేయడు. "పెళ్ళంటూ చేసుకుంటే పెన్ ఫ్రెండ్‌గా నాకు సంతృప్తి కలిగించిన అమ్మాయినే చేసుకుంటాను" అంటూ వుంటాడు వాడు. అయితే దుర దృష్టవశాత్తు ఇంత కాలం గడిచినా అవకి సంతృప్తి కలిగించిన పెన్ ఫ్రెండ్ లభ్యం కాలేదు.

"నీకు సంతృప్తి కలిగించి, నీలో చలనం కలిగించే పెన్ ఫ్రెండ్ లభ్యం అవుతుందా? లేక నీ నిరీక్షణ ఒక జీవిత కాలం అయి పోతుందా, ఏమిట్రా??" అన్నాను.

"నో... నో... నో! నిరీక్షణా, అన్వేషణా ఇక ఏమీ వుండవు. ఇదిగో ఈ వుత్తరం రాసిందే... ఈ అమ్మాయి పేరు విజయ భారతి. ఈమె భావాలూ, వ్యక్తిత్వం నాకు బాగా నచ్చాయి. పెన్ ఫ్రెండ్‌గా నన్ను సంతృప్తి పరచిన మొదటి అమ్మాయి ఈమే! బహుశా ఇక నన్ను సంతృప్తి పరచగల పెన్ ఫ్రెండ్ కోసం నేను అన్వేషించాల్సిన అవసరం నాకు వుండబోదనుకుంటాను."

అంటూ తన ముందువున్న ఓ వుత్తరాన్ని చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు శంకరం.

"బాప్‌రే, చాల అడ్వాన్సులో వున్నావు కదురా, నాకు చెప్పనేలేదే? ఇంతకూ ఆ అమ్మాయి ఎవరు? ఏవూరు? ఆమెవ్యక్తిత్వం ఎలాంటిది? ఆమెరూపం ఎలా వుంటుంది?" ప్రశ్నలు గుప్పించాను.

"నే నెప్పుడూ అడ్వాన్సులోనే వుంటా నురా. నీలా వెనుకబడ్డ ప్రాంతాన్ని కానుగా!

## సం-క్రాంతి కేతనం

వ్యక్తి – తనదైన
క్రాంతి కేతనాన్ని ఎగుర
వేసిన తర్వాతనే–
స్వేచ్ఛా సంగీతం వినిపిస్తుంది.
స్వాతంత్ర్య భారతి కనిపిస్తుంది

అలా నిలదొక్కుకున్న వ్యక్తికి,
కాంతి పథం ముందరున్నదే!
నడుస్తుంటే నలుగురూ వస్తారు
అడుగడుగునా అనుసరిస్తారు.

అప్పుడు –
క్రాంతి జీవితం
సంక్రాంతిగా మారటానికి
కాలం ఎంతో పట్టదు.

కాబట్టి మిత్రమా!
తక్షణం నీదైన
సం-క్రాంతి జెండా ఎగురవేయ్!
వ్యక్తి కేతనం శక్తి విప్పనోయ్!!

– కాణిపాకం లింగన్న

ఆ అమ్మాయి పేరు విజయభారతి అని చెప్పా నుగా. తను బి. ఏ. లిటరేచరు చదివింది. షార్టుహ్యాండు పాస్ అయింది. స్వంత ఊరు బెజవాడ. ప్రస్తుతం తను ఏదో ప్రయివేటు కంపెనీల్లో స్టెనోగా పని చేస్తోంది బెజవాడ లోనే. ఆమె వ్యక్తిత్వాన్ని గూర్చి నేను మాటలలో చెప్పలేను. నీవు ఆమె వుత్తరాలు చదువు ... నీకే తెలుస్తుంది. మొత్తానికి ఆమె నాకు బాగా నచ్చింది. ఐ లైక్ హర్ వెరీమచ్. ఆమె అందాన్ని గూర్చి నాకు తెలియదు. నేను ఇంకా ఆమెను చూడలేదు కదా? ఒక్కటి నిజం ఈ ప్రపంచంలోని అందమంతా ఆమెలోనే ఉండి వుండాలి. ఆమె ఫోటోకోసం వ్రాశాను. ఎందుకో పంపలేదు ఇంకా. ఇంకో రిమైండర్ కొడ్తాను."

అన్నాడు శంకరం. అతని కంఠస్వరంలో ఎంతో గర్వం, లోకాన్ని జయించినంత ధీమా ధ్వనించాయి.

"వెరీగుడ్, కంగ్రాచులేషన్స్, విష్ యూ ఆల్ ది బెస్ట్."

అన్నాను శంకరం భుజం తట్టి–కానీ తన పెన్ ఫ్రెండ్ ఆకారాన్ని అతను అద్భుతంగా ఊహించుకోవడం నాకు సిల్లీగా అన్పించింది.

ఊహలు ఎంత అద్భుతంగా వుంటాయి ? మనిషిని వాస్తవానికి మరీ దూరంగా అద్భుత లోకాలలోనికి తీసుకువెళ్ళగల శక్తి ఊహలకు మాత్రమే వుంది.

"థాంక్యూ, విజయభారతి నాకు వాసిన వుత్తరాలు చదువు" అన్నాడు శంకరం మంచం దిగుతూ.

"సారీరా మాకు ఆడిట్ ఇన్‌స్పెక్షన్ ప్రారంభం అయింది. ఇప్పుడు నేను చాల బిజీ తరువాత ఎప్పుడైనా చదువుతాను."

అన్నాను ఆఫీసు నుండీ వచ్చేటప్పుడు నాకూడా తెచ్చుకున్న ఫైల్స్ అందుకుంటూ.

*  *  *

మాఆఫీసుమీదికిదండెత్తివచ్చినఆడిటర్సూ, ఆడిట్ ఇన్స్‌పెక్టర్సూ దాదాపు రెండునెలల పాటు మా ఆఫీసును వదలలేదు. ఆడిట్ పూర్తయేసరికి మార్చి వచ్చేసింది. ఇక ఆపై అకౌంట్స్ అన్నీ క్లోస్‌చేసి మార్చి అయిందని పించుకునేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది కీలకమైన సీట్లో వున్న నాకు.

శంకరం అప్పుడప్పుడు విజయభారతి వుత్తరాలను గూర్చి, అందులోని విశేషాలను గూర్చి ఆమెనుగూర్చి ఏవో చెప్తూనేవున్నాడు. అయితే అతను ఏం చెప్పాడో కూడా గ్రహించ లేనంత, అతని ఆనందంలో భాగం పంచుకో లేనంత బిజీగా వుండిపోయాను నేను.

ఏప్రిల్ మొదటివారంలో నాలుగురోజులు శెలవు పెట్టేశాను మనసుకు విశ్రాంతిని ఇవ్వడం కోసం.

పని చేస్తున్నంతకాలం శెలవు పెట్టి విశ్రాంతి పుచ్చుకుంటే బావుంటుందని అన్పిస్తుంది. అయితే శెలవు పెట్టాక తొత్తిగా తోచకపోవడం వలన ఎందుకు శెలవు పెట్టామా ? అని అన్పిస్తుంది. ఇది సహజం.

నాలుగురోజులు శెలవు పెట్టిన నాకు రెండ్రోజులలోనే మరీ తోచకుండా అయిపోయింది మా ఊరు వెళ్ళి రావాలంటే కనీసం పదిరోజులు శెలవు కావాలి. తక్కువ శెలవులో నే నెప్పుడూ ఊరు వెళ్ళను.

మూడవరోజు ప్రొద్దుపోక గదిలో పడుకుని మునుకుతున్న నన్ను శంకరం ఉత్తరాల ఫైళ్ళు ఆకర్షించాయి.

తనకు వచ్చే ఉత్తరాలనన్నింటినీ విడివిడిగా ఫైల్ చెయ్యడం శంకరానికున్న హాబీలలో ఒకటి. తనకు ఉత్తరాలు వ్రాసే ప్రతి వ్యక్తి పేరా ఒక్కో ఫైలు ఉంచి, వారి ఉత్తరాలను జాగ్రత్తగా సీరియల్‌గా ఫైల్‌చేసి క్లీన్‌గా ఉంచడం అతని అలవాటు.

మంచంమీద నుంచీ లేచి 'లెటర్స్ ఫ్రం విజయభారతి' అని అట్టమీద వ్రాయబడి వున్న ఫైలు అందుకుని కుర్చీలో కూర్చుని చదవడం మొదలు పెట్టాను.

ఆ వుత్తరాలు వ్రాసిన అమ్మాయి విజయ భారతి ఎవరో కానీ చక్కటి వ్యక్తిత్వం, అద్భుతమైన ఆలోచనా శక్తి, లోకాన్ని సహృదయంతో చూడగలిగిన విశాల హృదయం కలిగివున్న యువతి అయి వుండాలి అన్పించింది. నాకు ఆమె ఉత్తరాలు చదువుతూ వుంటే. ఇంత ఆలోచించగలిగి, ఇంత ఇంటర్నల్ అవుట్ లుక్ కలిగిన ఆడపిల్లలు వుంటారా అన్పించింది.

ఆ వుత్తరాలలో ఎన్నో భావాలు, ఎన్నో సూచనలు, ఎన్నో విమర్శలు, ఎన్నో ప్రశ్నలు, ఎన్నో జవాబులు... శంకరం అదృష్ట వంతుడు... లేకపోతే ఇంత విజ్ఞానం కలిగి వున్న ఆడపిల్ల పెన్ ఫ్రెండ్‌గా లభించడమే కాక, ఇంత గొప్పగా వారి మధ్య పరిచయం పెరగడం జరగదు.

ఒక్కటి నిజం... శంకరం భావాలూ, ఈమె భావాలూ చాలా విషయాలలో వ్యతిరే కంగా వున్నాయి. అయితే స్నేహపూర్వక మైన వాదనలద్వారా, సూచనల ద్వారా వుత్త రాలలోనే ఒకరి భావాలు మరొకరు మార్చు కుంటున్నారు ఆమె, శంకరం. శంకరం చేసిన ఘాటయిన విమర్శలను సైతం ఎంతో స్పోర్టివ్‌గా ఆమె తీసుకుందని నేను ఆ వుత్తరాల ద్వారా గ్రహించాను. మారుతున్న కాలంలో, మారిపోతున్న మానవ మనస్తత్వా లలో రావాల్సిన మార్పులను గూర్చి ఆమె వెలిబుచ్చిన భావాలు నన్ను ఆశ్చర్యానికి గురి చేశాయి.

ఒక మనిషిని చూసి, పరిచయం చేసు కున్నాక ఎంతో కాలం గడిచినా కూడా కను క్కోలేని కొన్ని అభిప్రాయాలను, విషయా లను ఆ మనిషి వ్రాసే వుత్తరాలను బట్టి సులభంగా గ్రహించవచ్చునని నా అభిప్రాయం.

శంకరాన్ని అప్రిషియేట్ చెయ్యాక తప్పదు అనుకుంటూ ఫైలు మూసేసి సిగరెట్ వెలిగించుకున్నాను.

ఆ రోజు సాయంకాలం శంకరం గదికి రాగానే అన్నాను—


"హార్టీ కంగ్రాచులేషన్స్‌రా బ్రదర్... మొత్తానికి విజయభారతితో కలం స్నేహం చేసి నీ పెన్ ఫ్రెండ్ షిప్ జీవితంలో గొప్ప విజయాన్ని సాధించావు! విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్."

అయితే నేను అనుకున్నట్లు గొప్పగా రియాక్టు కాలేదు శంకరం. పైగా వేష తెల్లబోయేలా ఇలా అన్నాడు—

"సారీ రాజా! ఆ చాప్టర్ క్లోజ్ చేసే స్తున్నాను!"








# పెన్ ఫ్రెండ్

'ఏమిటి? ఎందుకు??' అని అడిగాను ఆతృతగా, కుతూహలంగా.

శంకరం మౌనంగా తన మంచం దిండు క్రింద నుండి ఓ వుత్తరాన్ని తీసి నా చేతికి అందించాడు. ఆ వుత్తరమూ విజయభారతి వ్రాసిందే. ఏ కారణం చేతో ఆ వుత్తరాన్ని ఫైల్‌లో పెట్టలేదు శంకరం.

విల్స్ పెక్ కింగ్స్ సిగరెట్ వెలిగించుకుని ఉత్తరాన్ని చదవడం మొదలు పెట్టాను—

'ప్రియమైన శంకరం గారికి,

మీ ఉత్తరం అందింది. మూడు, నాలుగు రోజులైంది మీ ఈ ఉత్తరాన్ని చదివాక నేను ఎంతో ఆలోచించి ఆత్మ విమర్శ చేసుకోవాల్సి వచ్చింది. అందుకే జవాబు కొద్దిపాటి ఆలస్యంతో వ్రాస్తున్నాను.

మీ ఉత్తరాలను బట్టి మీరు నన్ను ప్రేమిస్తున్నారని నేను ఎప్పుడో గ్రహించాను. అయితే నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నట్టుగానీ, మీ ప్రేమను అంగీకరించగలనని కానీ ఒక్క పర్యాయం కూడా స్పష్టంగానయినా వ్రాయలేదు. దానికి ముఖ్యమైన కారణాలు కొన్ని వున్నాయి.


మన స్నేహం వేరు, ప్రేమ వేరు. రెండూ శాశ్వతమైనవే అయినా మన విషయంలో అవి వేరు వేరుగానే వుండిపోతాయి.

మీరు మీ ఉత్తరంలో "విజయా! నీ ఉత్తరాలలో నిన్ను చూసి, చూసి, ఊహలతో నిన్ను ఊహించి, ఊహించి విసుగెత్తి పోయాను. అందుకే త్వరలో నీ వద్దకు వచ్చేస్తాను. నేను నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానంటే... ఇక ఆట్టే రోజులు నిన్ను చూడకుండా బ్రతకలేనని అన్పిస్తోంది నాకు. నీ వద్దకు రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోతాను. సుందరమైన నీ రూపాన్ని చూసి, సుస్మితమైన నీ చెంపలను నిమిరి, సుకుమారమైన నీ చేతిని ముద్దు పెట్టుకుని, మెత్తని నీ వడిలో తల వుంచుకుని పడుకుని విశ్రాంతి పొందాలని తపించి పోతున్నాను..." అంటూ వ్రాశారు.

అబ్బా! ఊహలెంత మధురంగా వుంటాయి? కానీ ఊహలు వేరు, వాస్తవం వేరు. వాస్తవానికి, ఊహలకూ ఎప్పుడూ పొంతన కుదరదు. అదే సృష్టిలోని విచిత్రం.




సంక్రాంతి శుభాకాంక్షలు




దొరుకు చోట్లు :

1. కూలర్స్ — ఏలూరు రోడ్, విజయవాడ.
2. యూనివర్సల్ మార్కెటింగ్ ఏజన్సీస్ & — విజయవాడ.
3. యస్.వి.యస్. డీలక్స్ ఫాన్సీ & బుక్ సెంటర్ — పటమట, విజయవాడ.
4. యశస్వి ఎంటర్ ప్రైజెస్ — మచిలీపట్నం
5. చంద్రశేఖర్ ఏజన్సీస్ — తాడేపల్లిగూడెం.
6. శ్రీలక్ష్మి ఏజన్సీస్ — రాజమండ్రి.
7. విశ్వరూప సర్వీసెస్ — ఒంగోలు.
8. దేవ్ అండ్ కొ — గుంటూరు.
9. ప్రేమా ఇంజినీరింగ్ & జనరల్ ఏజన్సీస్ — అమలాపురం.
10. అమరజ్యోతి రేడియో కార్పొరేషన్ — ఏలూరు.


# పెన్ ఫ్రెండ్

మీరు నన్ను ప్రేమిస్తున్నట్లుగా ఊహించగలిగాను కానీ, మీరు నన్ను ఇంత అందంగా ఊహించుకుంటున్నట్లు గ్రహించలేకపోయాను. అక్కడే ఏదో పొరపాటు జరిగింది

మీరు ఊహించుకున్న ఆంతరంగిక సౌందర్యం అంతా నాలో వుండవచ్చు కానీ మీరు ఊహించుకున్న బాహ్య సౌందర్యం మాత్రం నాకు లేదని తెలుపడానికి విచారిస్తున్నాను. నేను నల్లగా, లావుగా, పొడుగ్గా వుంటాను. పైగా నా కుడికాలు కొద్దిగా అవిటి, నా పలువరుస కూడా బావుండదు. ఈ కారణాల వలననే నాకు పెళ్ళి కాలేదని నా పరిచయస్తులందరూ అంటూవుంటారు. అవుతుందనీ నే ననుకోను.

మీరు నన్ను ఊహలలో ప్రేమించారు—అంతే...అందువలన మీరు నన్ను పెళ్ళి చేసుకోవాల్సిన అవసరం ఏ మాత్రమూ ఉండదు. అయితే ఒక్క విషయం ... నా ఆకారాన్ని గూర్చి తెలిశాక కూడా మీరు నన్ను ప్రేమిస్తూనే వుండేటట్లయితే ఈ నెల పదిహేనవతేదీ, శనివారం నాటికి తప్పక రండి ఇక్కడికి.

మీరు నన్ను ప్రేమించడం మానేసినా వచ్చేనష్టం ఏమీలేదు మన స్నేహానికి. మనం ఎప్పటికీ పెన్ ఫ్రెండ్స్‌గా మిగిలిపోదాం.

ఇకవుంటాను - ఎప్పటికీ మీ స్నేహితురాలు
విజయ భారతి'

ఉత్తరాన్ని చదివాక నాకు ఎంతో బాధతో పాటు కొద్దిపాటి నిరుత్సాహం కూడా కలిగింది. అయితే "షి ఈజ్ హ్యావింగ్ వెరీ బ్రాడ్ మైండ్" అనుకున్నాను. విశాల హృదయురాలు కాబట్టే స్నేహానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వదలుచుకుంది.

"ఒరేయి శంకరం. నీవు ఆమెను ప్రేమించడం మానేస్తావని నాకు తెలుసు. అయినా ఆమెతో కలం స్నేహం మాత్రం మానకు!" అన్నాను.

"లేదురా, ఇక ఆ విషయం క్లోజ్. అంతే!" అన్నాడు శంకరం.

నాకు కోపం వచ్చింది.

"అడవి మనిషిలా మాట్లాడకు! మనిషిని చూడకనే ప్రేమించెయ్యడం, మనిషిని చూశాక నచ్చకపోతే ప్రేమను విత్‌డ్రా చేసుకోవడం...

మనసంటే రెండు రకాల చొక్కాలుగా భావించే వీకైతే సరిపోయింది కాని చాలా మందికి అలా కాదు. షర్టు విప్పి, వేరే షర్టు తొడుక్కున్నంత సులభంగాదు మనసు మార్చుకోవడం నీవు ఆమెను ప్రేమించడం మానేస్తే ఈ లోకానికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ అంత వున్నతురాలితో స్నేహం మానెయ్యడం నీకే నష్టం. విజయభారతి లాంటి వ్యక్తితో స్నేహం గర్వించదగ్గ విషయం నాదృష్టిలో" అన్నాను కోపంగానే

శంకరం జవాబు చెప్పలేదు.


శంకరం తండ్రి సాకాలదగ్గరిమంగళం పేట ప్రక్క ఓ పల్లెటూరులో పెద్ద భూస్వామి. బోలెడు ఆస్తి వుండి శంకరానికి పిత్రార్జితంగా. పైగా శంకరం తన బ్యాంకులో త్వరలో ఆఫీసరు అవబోతున్నాడు. అతనిమీద, ఐదు అంకెల సంఖ్యలు వేయబడ్డ అందమైన అమ్మాయిల తాలూకు ఫోటోలు కుప్పలు తెప్పలుగా వడుతున్నాయి ఆపిల్లల తలి దండ్రులనుండీ. అతనికి విజయభారతిమీద ప్రేమ తొలగిపోవడంలో వింత లేకపోవచ్చు. కానీ అతనా చాప్టర్ ఎండ్ అనడం నాకు కొంత బాధను కలిగించింది.

సిగరెట్ వెలిగించుకుని ఆలోచనలో మునిగిపోయాను. విజయభారతి మీద చాల సానుభూతి కలిగింది నాకు. పాపం ఆ అమ్మాయి భావాలకు తగిన వ్యక్తి, సహృదయుడూ ఆమెకు తటస్థ పడకపోవచ్చు తన జీవితంలో. అందంగా వున్న యువతులు ఎంతోమంది పెళ్ళిళ్ళు కాలేకపోవడంతో ఇంట్లో బాధామయ జీవితాలు గడుపుతున్న ఈ కాలంలో విజయభారతి లాంటి వారి సంగతి చెప్పనవసరమే లేదు.

చీకటి పడకమునుపే గది తాళం పెట్టి బయల్దేరాము నేనూ, శంకరమూ ఊర్లోకి. సాయంకాలం పూట కాలి నడకన ఊర్లోకి వెళ్ళి భోంచేసి తిరిగిరావడం మాకుమామూలే!

సిగరెట్ త్రాగుతూ, ఆలోచిస్తూ, నడుస్తున్న నా మనసులో ఏవో భావాలు కదిలిపోతున్నాయి.

తను అనాకారినని విజయభారతి మొదటే శంకరానికి ఎందుకు వ్రాయలేదు! తనను

సంతానము!
గర్భాశయ వ్యాధులు
సుఖప్రసవము
సెక్సు అంతరంగిక
సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స
పోస్టు ద్వారా చికిత్సకలదు
సరోజ నర్సింగ్ హోమ్
డా. ఎస్. సరోజినీదేవి - డా. వి. నాయుడు
(సెక్సు స్పెషలిస్ట్)
H O. శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్ విజయవాడ-1
● బ్రాంచి ..., గుంటూరు

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్,
బెడ్ షీట్స్, టవల్స్,
కార్ సీట్ కవర్స్, సోఫా కవర్స్ కు
డెకార్స్

S.S.M. ప్రోసెసింగ్ మిల్స్



స్థాపితం-1968
వీణా ఎంబ్రాయిడరీస్ గ్రూప్
కొమారపాళ్యం-638 183 (సేలం జిల్లా, తమిళనాడు)

వస్త్రముల ప్రోసెసింగ్ మిల్లులలో అగ్రగణ్యులైన ఎస్.ఎస్.ఎమ్. ప్రోసెసింగ్ మిల్స్‌వారు ఫిక్సెడ్ డిపాజిట్లు, ప్రత్యేక ఫిక్సెడ్ డిపాజిట్లు కోరుతున్నారు..

ఫిక్సెడ్ డిపాజిట్లకు సంవత్సరానికి
అధిక వడ్డీ

18%

వరకు
(ప్రతినెలా చెల్లించబడును)

MAC/SSM/8-TEL

● ఇంకా ప్రత్యేక ఫిక్సెడ్ డిపాజిట్ల పథకం క్రింద కాలాంతమున చెల్లించబడు వడ్డి వివరం :

| డిపాజిట్టు రూ॥లు | కాల పరిమితి సం॥లు | వడ్డీ రూ॥లు | అసలు వడ్డీ మొత్తము రూ॥లు | సంవత్సరానికి సామాన్య వడ్డీ శతం |
|---|---|---|---|---|
| 1000 | 3 | 600 | 1600 | 20% |
| 1000 | 4 | 840 | 1840 | 21% |
| 1000 | 5 | 1100 | 2100 | 22% |

అంగీకరింపబడు కనీసపు డిపాజిట్టు రూ. 1000/- పైన రూ. 1000/-ల ద్విగుణీకృత సంఖ్యలలో.

ఫిక్సెడ్ డిపాజిట్ల పథకంను గురించి వివరములకు ఈ క్రింద వ్రాసిన అడ్రసువారిని కూడ సంప్రదించవచ్చును.
గోలి వెంకటేశ్వరరావు, 141, వస్త్రలత, విజయవాడ-1.

# అసలైన సంక్రాంతి!

జీవితాలలో కాంతి లేకపోయినా
చేతుల్లో కానులు కరువైనా
కడుపులో ఎలకలు పరిగెట్టినా
సంక్రాంతి వచ్చిందని
పండుగలు గుర్తుకుంటే
సరదా తీరినట్టేనా?
కాదు. కాకూడదు.
ఆకలితో అలమటించే అమాయకుల
అతుకుల బతుకులు కదుటబడినప్పుడు
కట్నం లేకుండా కన్నెపిల్ల కదలి
కన్నతండ్రి ఆవేదన తీరినప్పుడు
నిరుద్యోగికో ఉద్యోగం దొరికి
నిరాశ నిస్పృహాల అలలు ఆగినప్పుడు
పండిన పంటకు ఫలితం దక్కి
బక్కచిక్కిన రైతు బాగుపడినప్పుడు
సమస్యల వలయంనుండి
సామాన్యుడు బయటపడినప్పుడు
నాయకుల వాగ్దానాలు
ప్రభుత్వ పథకాలు అమలు జరిగి
బడుగు వర్గాలు బాగుపడినప్పుడు
అవినీతి అన్యాయం అరాచకాలు
అటకెక్కి మూటల్లో మూలపడినప్పుడు
స్వార్థం నిస్వార్థ మంటలో కాలి
బూడిదగా మిగిలినప్పుడు
అప్పుడు అసలైన సంక్రాంతి!
ఆరోజు అందరికీ సౌరభాల కాంతి!

— "శ్రీవాణి"

గూర్చి, తన భావాలను గూర్చి, తన మనస్తత్వాన్ని గూర్చి అంత విపులంగా వ్రాసిన ఆమె తన స్వరూపాన్ని గూర్చి ఎందుకు దాచి వుంచింది? పోనీ శంకరం తనను అభిమానిస్తున్నట్లు తెలియగానే తన బాహ్య స్వరూపాన్ని గూర్చి ఎందుకు తెలిపి వుండకూడదు? ఇంత పెద్ద సమస్యల తోరణానికి కారణం ఆమె మొదటే తన ఫోటో ఒక్కటీ పంపక పోవడం.

అయినా ఆమె తన ఉత్తరంలో వ్రాసినంత అనాకారి కాదేమో?

ఇలా ఆలోచిస్తూ నడుస్తున్న నేను హఠాత్తుగా ఉలిక్కిపడ్డాను. 'అసలు ఆమె అనాకారి కాదేమో?'' అన్న ఆలోచనతో.

"ఒరేయ్ నీవు ఆమెను ప్రేమించడం కంటెన్నా అయ్యేలా వుంటే ఆమె నిన్ను రమ్మని వ్రాసింది ఏ తేదీనాటికి?"

''పదిహేనవ తేదీకి!'' అన్నాడు శంకరం నిర్లిప్తంగా

''బాప్‌రే... ఎల్లుండేనన్నమాట. ఇప్పుడు నేరుగా పోస్టాఫీసుకి వెళ్ళి ఎల్లుండి ఉదయం

## పెన్ ఫ్రెండ్

తిరుమలా ఎక్స్‌ప్రెస్‌లో నీవు బెజవాడలో దిగబోతున్నట్లు ఆమెకు టెలిగ్రాం ఇవ్వాలి''

మసక వెలుతురులో విసుగ్గా చూశాడు శంకరం నా వైపే.

"నీకు నవ్వులాటగా ఉందా?"

"కాదురా బాబూ!... అసలు విజయభారతి అనాకారి కాదని నా అనుమానం. ఆమె వ్యక్తిత్వం లాగే ఆమె ఆకారం కూడా అద్భుతంగా వుండొచ్చు నీ హృదయ వైశాల్యాన్ని కనుక్కోవడానికి తను ఈ ప్లాను వేసి వుండవచ్చు కదా?'' అన్నాను.

"ఊ! అలా ఏం వుండదు లేరా!" అన్నాడు శంకరం. కానీ వాడి కంఠస్వరంలో ఏదో అనుమానం లేకపోలేదు.

"ఎందుకు వుండకూడదు? నా అనుమానం నిజం అయి వుండవచ్చు... నీవు ఓ సారి బెజవాడ వెళ్ళి రావాల్సిందే!'' అన్నాను.

"సరే వెళ్ళి పదిహేనవ తేదీ ఆమెను కలుస్తాను. ఆమె అనాకారిగానే వుంటే?"

"మై బాడ్‌లక్ అనుకుని రెండ్రోజులు ఆమెతో స్నేహంగా గడిపి తిరిగి వచ్చెయ్యి ఆ తరువాత ఏమైనా చేద్దువు ఈ చాప్టర్‌ని'' అన్నాను.

మొత్తానికి శంకరాన్ని ఒప్పించి మెస్‌లో భోజనం పూర్తి చేసుకుని, పోస్టాఫీసుకు పోయి టెలిగ్రాం ఇచ్చాము శంకరం పేరిట విజయభారతికి.

తిరుమలాలో బెర్తు బుక్ చేస్తానంటే ఒద్దన్నాడు శంకరం మరునాటి రోజు రాత్రి పదిగంటలప్పుడు అట్టాచీ గ్రీటా సర్దుకుని బాగ్ అందుకుని శంకరం బయల్దేరి స్టేషన్‌కి వచ్చేసరికి పదింపావు అయింది. టిక్కెట్ కొనుక్కుని నేను ప్లాట్‌ఫారం కు వచ్చేసరికి దర్జాగా ఓ రిజర్వేషన్ కంపార్టుమెంటులో కూర్చొని వేచి వున్నాడు శంకరం, కదలబోతున్న తిరుమలా ఎక్స్‌ప్రెస్‌లో టిక్కెట్ ముక్క వాడి చేతికిచ్చి "విష్‌యూ బెస్ట్ ఆఫ్ లక్!" అన్నాను. ట్రెయిన్ కదిలి వెళ్ళిపోయింది; నవ్వుతూ చెయ్యి ఊపుతున్న శంకరాన్ని తీసుకుని.

* * *

"సార్, మిమ్మల్ని ఫోనులో ఎవరో పిలుస్తున్నారు'' అన్నాడు అటెండరు రంగయ్య

ఎక్సిక్యూటివ్ ఇంజనీరు దగ్గర్నుండీ బోలెడు రిమార్కులతో వాపసు వచ్చిన ఫైల్సు చూస్తున్న నేను విసుగ్గా లేచాను సీట్లోంచి. ఫోనున్న గదిలోకి వెళ్ళి రిసీవరు తీసుకుని "రాజాగోపాల్ హియర్!" అన్నాను.

"నేనురా రాజా, వస్తున్నాను... ఇప్పుడే రైలుదిగి నీకు ఫోను చేస్తున్నాను స్టేషను నుండే గదికి వచ్చెయ్యి త్వరగా!" అని చెప్పి అవతల ఫోను పెట్టేశాడు శంకరం.

"ఏడి దుంపతెగా" అనుకున్నాను. మొన్నటిరాత్రి రైలు ఎక్కిన శంకరం ఈరోజు ఉదయాన్నే ఇక్కడ దిగేశాడంటే కనీసం తను విజయవాడలో ఇరవయి గంటలైనా గడపలేదన్నమాట! అంటే...? అతని రాకతోనే ఏం జరిగిందీ తెలుస్తోంది!

అయినా సస్పెన్సును ఏ మాత్రమూ సహించలేని నేను వెంటనే ఆఫీసులోంచి సెలవు పెట్టి స్కూటర్ మీద వేగంగా వెళ్ళాను గదికేసి.

(ఇంకా ఉంది)

పెద్దకథ

# పెన్ ఫ్రెండ్

టి.యస్. ఎ. కృష్ణమూర్తి

"రెండు గంటలు ఆలస్యంగా ట్రెయిన్ బెజవాడ చేరిందిరా. టాక్సీలో వెళ్లాను మ్యాపోస్టల్ కాలనీకి. పెద్ద కష్టం కాలేదు విజయభారతి ఇల్లు కనుక్కోవడం. ఆమె ఇంట్లోనే వుంది నాకోసం ఎదురుచూస్తూ" అంటూ ఆగాడు శంకరం.

"సస్పెన్సులు వద్దు! సూటిగా చెప్పెయ్" అన్నాను సిగరెట్ పీకను యాష్ ట్రేలో పడవేసి కొత్త సిగరెట్ వెలిగించుకుంటూ.

"చెప్పడానికేముందిరా, తను తన ఉత్తరంలో ఎలా వ్రాసిందో అలాగేవుంది. మరీ అనాకారి కాకపోయినా అందగత్తె మాత్రం కాదు."

నేను మౌనంగా వింటున్నాను.

"నేను మనసును అదుపులో వుంచుకుని ఆమెతో రెండ్రోజులైనా స్నేహపూర్వకంగా గడపాలని అనుకున్నాను. కానీ నావల్లకాలేదు, నా భావాలని అర్థం చేసుకుంది కాబోలు తను సులభంగానే వదిలేసిందని చెప్పవచ్చు. 89 ఎక్కి వరిగెత్తుకు వచ్చేశాను" అన్నాడు శంకరం.

"చాల గొప్ప పని చేశావు" అన్నాను. అంతకన్నా ఏం అనాలో తోచలేదు. నా మనసంతా విజయభారతి మీద సానుభూతితో నిండిపోయింది పాపం విజయభారతి లాంటి చక్కటి వ్యక్తిత్వం కలిగిన స్త్రీమూర్తికి ఎలాంటి భర్త దొరుకుతాడో? ఏమో? తన భావాలకు తగిన వ్యక్తి దొరకడం మాత్రం అసాధ్యం.

*       *       *

యల్. సి. ఇ. లో నా సహపాఠి మురళి పెళ్లికి అటెండ్ అవడం కోసం అనంతపురం వెళ్లాను నేను. శంకరంకి మురళితో పెద్ద

(గత సంచిక తరువాయి)

పరిచయం లేకపోవడం వలన పెళ్ళికి రాలేదు నాతోపాటు.

విజయవాడ ఎండలతో పోటీ పడుతున్నట్టున్నాయి అనంతపురంలో ఎండలు. పెళ్లి పందిరిలో జనం మధ్యా, భోజనాల పంక్తిలో జనం మధ్యా నలిగిపోయి, వుడికిపోయిన నేను, కోదండపాణి అనే మరో మిత్రుడూ కలిసి చచ్చి చెడి మా విడిది గృహానికి చేరుకున్నాము.

"ఏ లాడ్జిలోనో దిగక ఇక్కడికి ఎందుకు వచ్చారా బాబూ?" అన్పించింది. మా కన్న ముందుగా విడిది ఇల్లు చేరుకున్న పెద్ద మనుషులు కొందరు ప్రతి గదిలోనూ పడకలు పరచుకునేసి నిండిపోయి వున్నారు ఇంటి నిండుగా. చివరికి రెండు కుర్చీలు సంపాదించుకుని వరండాలో కూర్చోగలిగాము వేడి వేడి గాలిని అనుభవిస్తూ.

సహజంగా ప్రతి పెండ్లిలోనూ అతిధులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని పిస్తుంది. పెళ్లికొడుకు నూతన వధువు ఆకర్షణలో భూమేదో, ఆకాశమేదో తెలియని పరిస్థితిలో వుంటాడు. తక్కిన పెద్దలు అనేక పనులతో సతమతమైపోతూవుంటారు. ఇక మూలాంటి మొహమాటస్తులు అతిధులు ఇలాంటి అవస్థలు ఎన్నో ఎదుర్కోక తప్పదు.

సాయంకాలం వరకూ వేడిని భరించాక లేచి చల్లటినీళ్లతో స్నానాలు చేసి బట్టలు మార్చుకుని బయల్దేరాము నేనూ, పాణీ. పెళ్లి పందిరి చేరుకుని మురళిని పలుకరించి వాడు తెప్పించిన పెళ్లి కాఫీని కళ్లు మూసుకుని త్రాగేసి వెలుపల పడ్డాము, వాక్ వెళ్దా మంటూ. అక్కడి వాతావరణంలో వేడిని చూస్తే సినిమాకు వెళ్లాలనిపించదు.

కొద్దిదూరం నడిచాక ఎదురైన ఆటోను ఆపాడు పాణి అందులో కూర్చున్నాము. "కదిరి రోడ్డులో ఊరి వెలుపలికి పద!" అన్నాడు పాణి డ్రయివర్‌తో.

పదిహేను నిముషాలలో ఊరు దాటి వెలుపలికి వచ్చేసింది ఆటో ఊరికి బాగా దూరంగా రోడ్డుకు ఎడంవైపు వున్న ఓ పెట్రోలు బంకువద్ద ఆపించాడు పాణి ఆటోను. ఆటోను పంపించేసి బంకు పక్కగా కొంత దూరంలో వున్న బండమీద కూర్చున్నాము, కాస్త చల్లగా వస్తున్న గాలిని అనుభవిస్తూ, కబుర్లలో పడుతూ.

కోదండపాణి ఒరిస్సా ప్రస్తుత రాజధాని భువనేశ్వర్‌లో ఓ పెద్ద బ్యాంకులో సెక్షన్ ఆఫీసరు. మేమిద్దరం కలుసుకుని చాల కాలం అయి వుండడం వలన కబురు నిరవధికంగా సాగిపోతున్నాయి. మధ్యలో శంకరం విషయం వచ్చినప్పుడు నేను అతని పెన్ ఫ్రెండ్ విజయభారతి విషయం అంతా విపులంగా చెప్పాను పాణితో.

"శంకర్ డిడ్ ఎ బ్యాడ్ జాబ్!" అన్నాడు పాణి అంతా విన్నాక.

"ఎలా?"

సిగరెట్ వెలిగించుకుని రెండుదమ్ములు లాగి వదిలిన పాణి చెప్పాడు భావగర్భితంగా.

"రాజా ఉదాత్తంగా కన్పించడం వేరు ఉదాత్తంగా జీవించడం వేరు. ఉదాత్తంగా కన్పించడం చాల తేలిక అయితే, ఉదాత్తంగా జీవించడం చాల కష్టం. అయినా, కష్టం అన్పించినా ఉదాత్తంగా జీవించడంలో ఎంతో తృప్తి, ప్రశాంతత వున్నాయి. ఉదాత్తంగా కన్పించడం అంత ఆత్మవంచన మరొకటి వుండదు ఈ ప్రపంచంలో.

నీవు బహుశా నమ్మకపోవచ్చు... కొద్దికాలం క్రితం వరకూ నేను కేవలం ఉదాత్తంగా కన్పించేవాణ్ని తప్ప ఉదాత్తంగా జీవించాలని అనుకునే వాడ్ని కాను. అయితే ఒకే ఒక్కసారి చాల ఉదాత్తంగా ప్రవర్తించాను. దాంతో నాలో పెద్ద మార్పు వచ్చింది. అప్పట్నుంచీ ఉదాత్తంగా కన్పించడం మానేసి ఉదాత్తంగా జీవించడం నేర్చుకుంటున్నాను" అన్నాడు సాలోచనగా.

"వివరంగా చెప్పరాదూ!" అన్నాను చేతిలో సిగరెట్ విసిరేసి క్రొత్త సిగరెట్ వెలిగించుకుంటూ అంతలో మేము కూర్చున్నది పెట్రోలు బంకు ప్రాంతం అని గుర్తు


పేరున్నాయి ఆరుమంది ఆడవాళ్ళు, ఇద్దరు మగవాళ్ళు. అందరూ గ్రాడ్యుయేట్సే నన్నీ, షార్టుహ్యాండులో హండ్రెడ్‌వర్డ్స్ స్పీడుకు తక్కువ స్పీడు కలిగిన వాళ్ళు ఎవరూ లేరని తెలుపుతోంది లిస్టు.

ఇంటర్వ్యూ ఇంకా రెండ్రోజులుందనగా లిస్టులోని ముగ్గురు అమ్మాయిల తాలూకు బంధువులు నన్ను కలుసుకున్నారు స్ట్రాంగ్ రెకమెన్‌డేషన్సుతో. ఇద్దరు మగపిల్లకాయలూ కూడా నన్ను కలుసుకున్నారు. వాళ్ళ వాలకం చూస్తే వాళ్ళు రెకమెన్‌డేషన్సుతో వున్నట్లే అన్పించింది నాకు.

ఇంటర్వ్యూ రేపనగా ఎంప్లాయిమెంటు ఆఫీసర్ దగ్గర్నుండి నాకు ఫోన్ వచ్చింది.

"మిస్టర్ సాంబ్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా మీకు ఫోన్ చేయడం లేదు ప్రస్తుతం, మానవత్వం వున్న ఒక సామాన్య పౌరుడిగా ఫోన్ చేస్తున్నాను

స్టెనో పోస్టుకోసం మీకు పంపినలిస్టులో వై. సుజాత అనే అమ్మాయి పేరు వుంది కదూ? ఆ అమ్మాయి చాల కష్టాలలో వుంది. ఆమె భర్త పాకిస్తాన్ వాళ్ళతో జరిగిన యుద్ధంలో చనిపోయాడు. ఆ






వచ్చి వెంటనే లేచివెళ్ళి విసిరికొట్టిన సిగరెట్ పీకను కాలితో త్రొక్కి తిరిగివచ్చి కూర్చున్నాను.

"సంవత్సరం క్రితం మా బ్యాంకులో సెక్షన్‌లో ఒక స్టెనో పోస్టు వేకెట్ అయింది. పోస్టింగ్ అథారిటీ వాడే. పోస్టు విషయం యంప్లాయిమెంటు ఆఫీసుకు అడ్రస్ చేశాము. ఎంప్లాయిమెంటు ఆఫీసు నుండీ లిస్టు వచ్చింది. ఆ లిస్టులో ఎనిమిది

ఓం శ్రీ మాత్రే నమః



## నవశక్తి నిలయం నుంచి
## భక్తులకు వినూత్న అవకాశము

శ్రీ మురుగన్స్ మరియు జగద్గురువులు ఆశీర్వాదముతో
దైవదత్తమైన వస్తువు రూపొందించు సంస్థ

**శ్రీ కంచి కామకోటి శ్రీ జయేంద్ర సరస్వతి,**
**శ్రీ శృంగేరి శారదాపీఠ మహా సన్నిధానము,**
**గోండల్ శ్రీ ఆచార్య శ్రీ శరణతీర్థ మహరాజ్**
**మరియు ఇతర ఋషి తుల్యులు.**

| | | |
|---|---|---|
| 1. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) $2\frac{1}{4}'' \times 2\frac{1}{4}''$ | రూ. 450—00 |
| 2. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) $1\frac{1}{2}'' \times 1\frac{1}{2}''$ | రూ. 250—00 |
| 3. | దృష్టి నివర్తి యంత్రము. | రూ. 45—00 |
| 4. | దృష్టి నివర్తి డాలర్ (ఈ యంత్రము కలిగియున్న వారికి దుష్ట శక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టి దోషమును హరించి ప్రమాదములు మొదలైనవి జరగకుండును. ఎటువంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, వ్యాపారములోగాని కూడ ఉంచుకొనవచ్చును). | రూ. 37—00 |
| 5. | వివాహప్రాప్తి డాలర్ (వివాహములు త్వరగా జరుగుటకు) | రూ. 45—00 |
| 6. | ధనప్రాప్తి డాలర్. | రూ. 45—00 |
| 7. | కామాక్షి డాలర్. | రూ. 45—00 |
| 8. | శ్రీ చక్రం యంత్రం $3'' \times 3''$ | రూ. 115—00 |
| 9. | శ్రీ చక్రండాలర్. | రూ. 45—00 |
| 10. | స్ఫటికమాల 54 పూసలు | రూ. 60—00 |
| 11. | ఒరిజనల్ తామరమాల 54 పూసలు | రూ. 100—00 |
| 12. | నవగ్రహ డాలర్లు (9 రకములు) ఒక్కొక్కటి. | రూ. 37—00 |
| 13. | రుద్రాక్షమాల 54 పూసలు | రూ. 250—00 |
| 14. | ఎలక్ట్రానిక్ బ్రాస్‌లెట్ 12 రాసులు ఒక్కొక్కటి | రూ. 20—00 |
| 15. | అష్టలక్ష్మి మరియు ఇతర దేవతా డాలర్ [ఎంబోసిడ్‌నమూనా] | రూ. 105—00 |

ఆర్డరుతో పాటు విలువపై 25 శాతమును ముందుగా పంపవలెను.
వస్తువులు వి.పి.పి. పోస్టు ద్వారా పంపబడును.

సంప్రదించండి.

విశ్వకర్మజ్ఞ శ్రీ విద్యా ఉపాసక స్వామిజీ,

## శ్రీ ఎస్. టి. మురుగభూషణం.

(ప్రెసిడెంట్ మరియు సలహాదారుడు)

# నవశక్తి నిలయం,

**153, లాయడ్స్‌రోడ్, గోపాలపురం, మద్రాసు-600086.**

ఫోన్ : 812013. ఉత్తర ప్రత్యుత్తరములు తమిళము మరియు ఇంగ్లీషులో.


## పెన్ ఫ్రెండ్

అమ్మాయికి ఇద్దరు పిల్లలు కూడా. వారు కాక ఆమె మీదనే ఆధారపడ్డ వాళ్ళు ఇంకా ముగ్గురున్నారు... ఆమె తండ్రీ, ఆమె భర్త తల్లి దండ్రులూ.

అర్థం అయిందనుకుంటాను ఆమెకు జాబ్ ఎంత అవసరమో ? మరొక విషయం ఆమె అందంగా వుండదు, కాస్త అనాకారి అనే చెప్పాలి. అయితే ఆమె వ్యక్తిత్వం, ఆమె మనస్తత్వం ఎంత వున్నతమైనవో నేను చెప్పలేను. చాలా గొప్పవ్యక్తి ఆమె.

కాని, ఆమె అనాకారి అయిన కారణంగా ఆమెకు వుద్యోగం దొరకడం లేదని నా నమ్మకం.

మీరు కొంత వుదారంగా ప్రవర్తించి ఆమెకు వుద్యోగం ఇస్తే ఆమె జీవితం ఓ దారిన పడుతుంది తప్పక!"

అని చెప్పి నా జవాబుకోసం అయినా ఎదురు చూడకుండా ఫోన్ పెట్టేశాడు ఆయన.

ఆ మరునాడు ఇంటర్వ్యూ చేశాను ఎనిమిదిమందినీ. సుజాత వికారంగా వుంది చూపులకు. తక్కిన ఐదుమందీ అప్సరసలలా ఉన్నారు ఆమె ముందు. ఆ ఐదుమందిలో ఎవర్ని స్టెనోగా తీసుకున్నా నా సెక్షన్‌కే కళ వచ్చేస్తుంది. మగవాళ్ళిద్దరూ కూడా సకల అర్హతలతోపాటు రెకమెండేషన్స్ కూడా తెచ్చుకున్నారు.

ఎంతో ఆలోచించాను, వారం రోజుల పాటు సెలక్షన్ వాయిదా వేసి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాను. సుజాతకు ఉద్యోగం ఇచ్చాను.

ఆమెకు ఉద్యోగం ఇచ్చిన తరువాత నేను పొందిన ఆనందం, సంతృప్తి మాటలతో చెప్పలేను. బాహ్య సౌందర్యం తప్ప తక్కిన అన్ని అర్హతలూ ఆమె కున్నాయి. అసలు అలాంటి క్యారెక్టరు కలిగిన వాళ్ళు ఈ ప్రపంచంలో వుంటారా! అన్పించింది ఆమె ప్రవర్తనను చూస్తూ వుంటే.

ఆమె మామూలు మనిషి కాదు. ఏ వుమెన్ ఆఫ్ గ్రేట్ క్యారెక్టర్ ఎండ్ గ్రేట్ మెంటాలిటీ! పైగా మనదేశం కోసం ప్రాణాలు అర్పించిన ఒక వీర సైనికుడి భార్య. ఆమె ఇప్పుడు మా బ్యాంకులో అందరికీ అభిమాన పాత్రురాలు. ఆమెను చూసినప్పుడల్లా నేను ఎంతో గర్వంగా వుప్పొంగిపోతూ వుంటాను.

ఆమెకు నిజాయితీగా ఉద్యోగం ఇచ్చినందుకే నేను పొందుతున్న ఆనందం చాలా గొప్పగా వుంది శంకరం విజయభారతిని వివాహం చేసుకుని ఆమెతో జీవితాన్ని పంచుకుంటుంటే మరెంత ఆనందం అనుభవిస్తాడో కదా?"

అంటూ ముగించాడు పాణి.

పాణి చెప్పిన విషయాలు నాలో కొత్త రకమైన ఆలోచనా విధానాలను రేకెత్తించాయి ఆలోచనలు గిరగికాలుగా నా మనసును చుట్టుముడుతూంటే సిగరెట్ నోట్లో వుంచుకున్నాను. ఇంపోర్టెడ్ సిగార్ లైటర్‌తో వెలిగించాడు కోదండపాణి.

* * *

భగవంతుడు నాకు కష్టాలంటూ కలిగించలేదు ఇంతవరకూ ఎప్పుడూ. ప్రేమగా పెంచారు నన్ను నా తల్లిదండ్రులు. ఏదో చదివేవాణ్ని. బొటాబొటీ మార్కులతో పాస్ అయ్యేవాణ్ని సులభంగా పాలిటెక్నిక్ కాలేజీలో సీటు దొరికింది యల్. సి. ఇ. అయిపోగానే గవర్నమెంటు ఉద్యోగం దొరికింది త్వరగానే. నాకు తెలిసి నేనెప్పుడూ జబ్బు పడలేదు కూడా.

మా ఊళ్ళో నా పేరిట ఇల్లూ వాకిలీ, పొలం పుట్రా వున్నాయి. నా తల్లిదండ్రులకు నేను డబ్బు పంపాల్సిన అవసరం లేదు. వాళ్ళే నాకు పంపుతూ వుంటారు తరచుగా. నా జీతంలో సగం సగానికి పైగా డబ్బు మిగిలిపోతూ వుంటుంది ప్రతినెలా.

ఇంత సుఖంగా జీవిస్తున్న నేను ఉదాత్తంగా జీవించాలని ఎప్పుడూ ప్రయత్నించలేదు. కనీసం ఉదాత్తంగా జీవితం గడుపుతున్నట్లు కన్పించడానిక్కూడా ప్రయత్నం చేయలేదు. నేను తటస్థజీవిని. ఇంతవరకూ ప్రపంచంలో ఎవరికి నావల్ల పెద్ద లాభంగానీ, నష్టంగానీ కలగలేదని చెప్పవచ్చు.

కాలేజీ రోజులలో శశి అనే అమ్మాయిని ప్రేమించాను మనసులోనే. తీరా నేను నా ప్రేమను వ్యక్తపరచాలని ప్రయత్నం చేయబోయే సమయానికి ఆ అమ్మాయి గిరి అనే యువకుణ్ని ప్రేమించి పెళ్ళి చేసుకుని చదువుకు గుడ్‌బై కొట్టేసింది. మా పాలిటెక్నిక్ కాలేజిలో అప్పుడున్న అమ్మాయిలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. మరెవరూ నన్ను ఆకర్షించలేకపోయారు. అసలు ప్రేమ, పెళ్ళి అనే వాటి మీద ఇంటరెస్టు పోయింది నాకు.

"విజయభారతిని నేనెందుకు పెళ్ళి చేసుకోకూడదు?" ఈ ప్రశ్న పెరిగి పెరిగి వింతో పెద్దదయింది నాలో. అనంతపురం నుండి తిరిగివచ్చిన తరువాత.

* * *

"శంకర్, విజయభారతిని నేను పెళ్ళి చేసుకుంటే నీకేమయినా అభ్యంతరమా?" అని అడిగాను ఓరోజు ఉరుకుతూనే అందంగా సాగిపోతున్న బొగ్గుబండిని చూస్తూ.

శంకరం నాకేసి ఆశ్చర్యంగా చూశాడు. తనకి నా ప్రశ్న సరిగ్గా అర్థం అవడానిక్కొన్ని నిమిషాలు పట్టింది

"నీకు పిచ్చిగానీ పట్టలేదు కదా?" అన్నాడు.

"భగవంతుడి దయవలన అలాంటిదేమీ లేదులే. ఇప్పుడు చెప్పు... నేను ఆమెని వివాహం చేసుకుంటే మనమధ్య స్నేహంలో మార్పులు ఏమీ రావు కదా?"

"నోరు ముయ్యరా! నీవు ఆమెను చేసుకుంటే మన స్నేహంలో మార్పెందుకు వస్తుంది? కొంతకాలం పెన్ ఫ్రెండ్‌గా వున్నాను. నీవు తనని చేసుకుంటే ఓ బ్రదర్‌గానో, ఆర్డినరీ ఫ్రెండ్‌గానో మారుతాను. అంతే!" అన్నాడు శంకరం.

శంకరంలోని స్పెషాలిటీ అదే జీవితంలో దేన్నీ పెద్ద సీరియస్‌గానూ, సిల్లీగా తీసుకోడు సహజంగా.

"థాంక్స్... నేను ఆమెను పెళ్ళి చేసుకుంటాను త్వరలో!"

శంకరం కళ్ళలో నా పట్ల ఏనాడూ లేని గౌరవం కన్పించింది. లేచివచ్చి నన్ను కౌగలించుకున్నాడు మంచం మీదే


"నీవు చాలా గొప్పవాడివిరా ... నీవు నా ఫ్రెండ్ అయినందుకు నేను గర్వపడుతున్నాను!" అన్నాడు

ఆ రోజే విజయభారతికి ఉత్తరం వ్రాసేశాను ఇలా -

'కుమారి విజయభారతి గారికి,

మీకు నేను శంకరం ఉత్తరాల ద్వారా తెలుసు కొద్దిగా జ్ఞాపకం తెచ్చుకోండి. నన్ను రాజారావు అంటారు. మీరు నాకు బాగా తెలుసు మీ వుత్తరాల ద్వారా

మీ ప్రతి ఉత్తరమూ చదివాను నేను. మీ వ్యక్తిత్వం, మీ భావాలు, మీ ఆలోచనా విధానం నన్ను ముగ్ధుణ్ని చేశాయి. నేను మిమ్మల్ని చాలా ఎక్కువగా అభిమానిస్తున్నాను. మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలని కూడా అనుకుంటున్నాను. నేను మీకు నచ్చితే,



క్షమించాలి. ఇంత డైరెక్టుగా వ్రాసేస్తున్నందుకు. నా నైజం ఇది.

నన్ను గూర్చి పూర్తి వివరాలు వ్రాస్తున్నాను ఇప్పుడు. నేను గవర్నమెంటు ఉద్యోగిగా నెలకు ఏడువందల వరకూ సంపాదిస్తున్నాను. కొద్దిగా ఆస్తిపాస్తులు వున్నవాడిని. శంకరం కన్న కూడా కాస్త అందంగానే వుంటానని అనుకుంటాను. నాకు బాహ్య సౌందర్యాన్ని గూర్చి పెద్దగా పట్టింపులేదు. మిమ్మల్ని పెళ్ళి చేసుకుని మీతో నా జీవితాన్ని ఆనంద మయం చేసుకోగలననే నా విశ్వాసం.

ఇలా సూటిగా ఉత్తరం రాస్తున్నందుకే కాదు, నేను చేయబోతున్న మరో అనాగరికపు పనికి కూడా మీరు నన్ను క్షమించాలి. నేను మీ అనుమతి పొందకుండానే మిమ్మల్ని కలుసుకోవడానికి వచ్చేస్తున్నాను వచ్చే శనివారం నాటి ఉదయాన్నే నేరుగా మీ ఇంటికి వచ్చేస్తాను క్షమించండి. నాకోసం ఎదురు చూస్తారని ఆశిస్తాను.

మిమ్మల్ని కలుసుకునే వరకూ సెకన్లు లెక్కిస్తూ గడుపుతున్నాను.

మిమ్మల్ని అభిమానిస్తూ, మీతో

# పెన్ ఫ్రెండ్

జీవితాన్ని పంచుకోవాలని ఆకాంక్షిస్తున్న ఒక వ్యక్తి...

రాజారావు,

నన్ను పొగడ్తలతో ముంచేసిన శంకరం ఉత్తరం అందుకుని పరిగెత్తాడు పోస్టుచేయడానికి స్వయంగా.

*  *  *

ఆఫీసు పనుల వత్తిడివలన రైల్లో, రిజర్వేషన్ చేయించుకోలేక పోయాను.

"నీ కెందుకురా శ్రమ! నే నున్నానుగా" అన్నాడు శంకరం నవ్వి.


వాడు చెప్పే థియరీ ఇది "నీవు – ఇలాగే "ఫ్రాడ్, బ్రీచ్ ఆఫ్ ట్రస్టు నాకు వద్దు. ఐయాం స్ట్రెయిట్ ఫార్వర్డు" ఇలాటి పెద్ద పెద్ద డైలాగులు వల్లె వేస్తూంటే ఈ ప్రపంచంలో బ్రతకలేవురా. ఇప్పుడు చూడు నీకు రిజర్వేషను కావాలంటే రైల్వేస్టేషనుకు వెళ్ళాలి, ఎంతోసేపు క్యూలో నించోవాలి, ఆపై రిజర్వేషను క్లార్కు దయా ధర్మాల మీద రిజర్వేషను సంపాదించుకోవాలి. నీవు ఇంత కష్టపడి రిజర్వేషను తెచ్చుకున్నావనుకో... తీరా రైలు బయల్దేరే సమయానికి ఎవడో వస్తాడు ... టి. సి. కి ఓ రెండ్రూపాయలు ఎక్కువ ఇచ్చి సునాయాసంగా నీ ప్రక్క బెర్తు సంపాదించుకునే స్తాడు రెండే రెండు నిముషాలలో. ఆపై హాయిగా నిద్రపోతాడు మరో రెండు నిముషాలలో. వాడి హాయి చూస్తే కష్టపడి బెర్తు సంపాదించుకున్న నీకు నిద్ర పట్టదు.

కాబట్టి భాయీ సాబ్, మీరు రిజర్వేషను గూర్చి బెంగపడక ఏ ట్రెయిన్‌కు వెళ్తారో చెప్పండి చాలు!"

శంకరం చెప్పేదీ నిజమే అన్పించింది. మారిపోతున్న ఈ ప్రపంచంలో మానవుడు బ్రతకాలంటే ఎంతో చాకచక్యం కావాల్సిందే. అక్కడక్కడ అంతరాత్మ నోరు మూయ్యక తప్పదు కూడా!

"తిరుమలకు వెళ్తే బావుంటుందనుకుంటాను" అన్నాను.

శుక్రవారం రాత్రి పదిగంటలకు రైల్వే స్టేషను చేరుకున్నాము. గూడూరు లో తిరుమలా ఎక్స్‌ప్రెస్ దాదాపు పాతిక నిముషా


విక్రయశాలలు : ఆంధ్రప్రదేశ్ : 21-7-802, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-500 002.
కర్ణాటక : 2 బి.వి.కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూర్.

వరకూ ఆగుతుంది ఇక్కడినుండి ఎలక్ట్రిక్‌తో నడుస్తుంది తిరుమలా. అందువలన ఇంజను మార్పు కూడా ఇక్కడే జరుగుతుంది.

వియిర్‌బ్యాగ్ క్రిందపెట్టి విల్స్ స్పెషల్ లాంగ్ సిగరెట్ కాలుస్తూ రెండవప్లాట్‌ఫాం మీద నిలబడ్డ నాకు నవ్వువచ్చింది ఎందుకంటే టిక్కెట్టు కొనుక్కొచ్చిన శంకరం ఓ రిజర్వేషను కంపార్టుమెంటు టి. సి. ని జిడ్డులా పట్టుకున్నాడు ఆ టి. సీ. ఎవరో అమాయకుడిలా వున్నాడు. కసిరికొట్టడానికి బదులు ఎంతో మర్యాదగా జవాబిస్తున్నాడు.

"బాబూ బెర్తులు ఏమీ ఖాళీలేవయ్యా! నా కంపార్టుమెంటులో, వెళ్ళి మెద్రాసు కోటా వున్న కంపార్టుమెంటులో ప్రయత్నం చెయ్యండి" అంటున్నాడు ఓపికగా.

"మెద్రాసుకోటా ఫుల్ అయిపోయిందండీ, అందుకే మిమ్మల్ని కలుస్తున్నది ... మన విక్టర్‌గారు లేరూ, అదేనండీ విక్టర్‌గారు... ఆ మధ్య బెజవాడలో కలిశారులే ... నాకూ ఆయనకూ మాంచి స్నేహం... ఆయనన్నారు నీకెప్పుడైనా ఏదయినా హెల్ప్ కావాల్సివస్తే మా పైడిరాజుగార్ని అడుగు అన్నారండీ ... అప్పట్ను మాక్కావల్సింది ఒక బెర్తే...ఒక్క బెర్తు చాలు..." అంటున్నాడు శంకరం.

ఆ టి సీ. నే ననుకున్నట్లు అమాయకుడే ...ఐస్ అయిపోయాడు. బిల్‌బుక్ తీసి ఓ బెర్తు వ్రాసి ఇచ్చేశాడు చకచకా అంతేకాదు స్వయంగా బెర్తు ఎక్కడుందో కూడా చూపించాడు.

బెర్తు మీద వియిరుబ్యాగు — పడవేసి మళ్ళీ ప్లాట్‌ఫాం మీదికి వచ్చాను.

"విక్టర్ ఎవరు ? పైడిరాజు ఎవరు ? ఏమిటి ఈ గందరగోళం ?" అని అడిగాను శంకరాన్ని.

"ఈ టి. సి. పేరు పైడిరాజు. ఇతని మామగారో, మరో బంధువో విక్టర్ గారనే వ్యక్తి వున్నాడని విన్నాను. ఇద్దరూ నాకు పరిచయం లేదు. చెప్పానుగా ఈ సమాజంలో అప్పుడప్పుడు మోసంచెయ్యకపోతే సుఖంగా నడిచేది కష్టమని" అన్నాడు శంకరం నవ్వి.

ఎలక్ట్రిక్ ఇంజను కూత పెట్టింది. నేను పెట్టెలోకి ఎక్కాను. రైలు కదిలింది.

"విష్ యూ ఆల్ ది బెస్ట్, బై" అన్నాడు శంకరం రైలుతోపాటు పెద్ద పెద్ద అడుగులు వేసి చేయి వూపుతూ.

రైలు చేస్తున్న భయంకర శబ్దాలతో నాకు నిద్ర చెదిరిపోయి మెలకువ వచ్చేసింది. అరచేతని కళ్ళకద్దుకుని బెర్తుమీంచి క్రిందికి దిగాను క్రిష్ణాకెనాల్ జంక్షనును వదిలేసిన రైలు వంతెన మీద నడుస్తోంది, భయంకరంగా శబ్దాలు చేస్తూ. క్రింద క్రిష్ణానది నరవళ్ళు త్రొక్కడంలేదు. నెమ్మదిగా పారుతోంది. ప్రకాశం బ్రిడ్జికి క్రొత్తగా అమర్చిన విద్యుద్దీపాలు తోరణాలలా అద్భుతంగా కన్పిస్తున్నాయి.

చేతి గడియారం చూసుకున్నాను మూడు ముప్పై నిముషాలు మాత్రమే అయింది. కొద్దిసేపట్లోనే విజయవాడ రైల్వేస్టేషనులో నాలుగవ నంబరు ప్లాట్‌ఫారంమీద ఆగింది తిరుమలా ఎక్స్‌ప్రెస్.

తెల్లవారురూమున మూడు ముప్పావుకే విజయవాడ చేరిన రైలు నన్ను సందిగ్ధంలో

## సద్గమయ

ఇరుదారుల గది మన హృదయం
ఒకదారి సత్, మరొకదారి అసత్
మెదడు మేడ దిగివచ్చే ఆలోచనలు
సత్–మార్గం గుండా పయనిస్తే
ప్రపంచాన్ని ఉద్దీప్తం చేయగలవు
అసతో మా సద్గమయ.

— కట్టా నరసింహులు

పడవేసింది. చేరవలసిన సమయం నాలుగున్నర. తమ జాతి ఆనవాయితీ ప్రకారం కనీసం అరగంట ఆలస్యంగా అయినా ఐదు గంటలకు చేరుతుంది. బయల్దేరి వెళ్ళి విజయభారతి వాళ్ళ ఇల్లు చేరుకునేసరికి తెల్లవారిపోతుంది అనుకున్నాను. కానీ ట్రెయిన్ బిఫోర్‌గా రీచ్ అయింది.

బ్రిడ్జి ఎక్కి 1 ఏ నంబరు ప్లాట్‌ఫాం మీద దిగి, అధునాతనంగా తయారైన స్టేషనులోంచి వెలుపలికి వచ్చాను.

నలుగురైదుగురు రిక్షావాళ్ళు నాదగ్గరకు దూసుకు వచ్చారు రిక్షా అవసరం లేదని చెప్పి సిగరెట్ వెలిగించుకున్నాను

రిక్షా వాళ్ళందరూ వెళ్ళిపోయినా ఒక కుర్రవాడు మాత్రం వదల్లేదు నన్ను.

"సార్ ఆర్‌టీసీ బస్టాండుకైనా, దుర్గ మెట్లదగ్గరకైనా,స్నానాలఘట్టందగ్గరకైనా ఒక్క రూపాయి ఇవ్వండి సార్ చాలు" అంటున్నాడు.

బెజవాడలో రిక్షా చార్జీలు ఫర్వాలేదు. పసితనం వీడని ఆ రిక్షా కుర్రాడిని చూస్తూ వుంటే బాధేసింది. అయినా పైకి మాత్రం "ముప్పావలా" అన్నాను.

"సరేసార్! రండి బోనీ అయినా అవనీ" అంటూ వాడు నా బ్యాగు అందుకున్నాడు. వాడి రిక్షాలో కూర్చునాకగానీ ఎక్కడికో ఒక చోటికి వెళ్ళక తప్పదు అన్నది స్ఫురించ లేదు.

"క్రిష్ణగట్టుకి పోనీ!" అన్నాను బద్ధకంగా.

రిక్షా కుర్రవాడు నిక్కి నిక్కి రిక్షా త్రొక్కుతుంటే నాకు ముళ్ళమీద కూర్చున్నట్టే అన్పించింది. భగవంతుడు మానవులమధ్య ధనవంతులూ, పేదవాళ్ళూ అనే తేడాలు ఎందుకు సృష్టించాడా అన్పించింది.

ప్రకాశం బిడ్జి వెనుకనున్న స్నానఘట్టం వద్ద దిగి ఒకరూపాయి ఇచ్చి రిక్షా కుర్రాణ్ని పంపేశాను. స్నానఘట్టంలో స్నానం చేస్తున్న వారు ఒక్కరూ లేరు. వియిర్‌బ్యాగు మెట్టు మీద పెట్టి, బట్టలు విప్పి బ్యాగు మీద పడవేసి క్రిష్ణలో బాగా తలస్నానం చేశాను. బట్టలు మార్చుకుని వియిర్‌బ్యాగ్ సర్దుకుని దగ్గరేవున్న ఆంజనేయస్వామికి నమస్కారం పెట్టి బయల్దేరాను.

విద్యుద్దీపాలతో మెరిసిపోతున్న విజయవాడను కనిపించినంత మేర చూసుకుంటూ మెటాడార్ రూటమ్మట దుర్గకొండ ఎక్కి, దుర్గాదేవిని దర్శనం చేసుకుని, మెట్లమ్మట క్రిందికి దిగివచ్చేసరికి, బాగా తెల్లవారిపోయింది

మెయిన్‌రోడ్డులోకి వచ్చి కొంతసేపు నిలుచున్నాను. ఓ టాక్సీ వచ్చింది ఖాళీగా. దాన్ని ఆపి ఎక్కాను అడ్రసు చెప్పి. ట్రాఫిక్ లేని రోడ్ల మీద వేగంతో పరుగులు తీసింది టాక్సీ.

న్యాపోస్టలు కాలనీలో నే చెప్పిన ఇంటి నంబరు వెతుక్కుంటూ నెమ్మదిగా టాక్సీని నడిపి సరిగ్గా విజయభారతి ఇంటిముందే ఆపాడు డ్రయివరు. ఇల్లు వెతుక్కోవాల్సిన సమస్య లేకుండా పోయినందుకు సంతోషిస్తూ, డబ్బు చెల్లించి టాక్సీ పంపేశాను.

(ఇంకావుంది)

పెద్దకథ

# పెన్ ఫ్రెండ్

టి.యస్.ఎ. కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

విజయభారతి వాళ్ళ ఇల్లు పెద్దదీకాదు, చిన్నదీ కాదు. మధ్యరకం పెంకుటిల్లు. విజవాడలో కాలనీలలో స్వంతం పెంకుటిల్లు వున్నాయన్న మాట అనుకున్నాను. ఇంటి ముందున్న పూలతోట పెంకుటిల్లు అందాన్ని రెట్టింపు చేస్తోంది. ఇనుపగేటు తోసుకుని క్రోటన్సు మధ్యనున్న గచ్చు నేలమీద పది పన్నెండు అడుగులు వేశాను అంతలో గబగబా ఎదురు వచ్చింది విజయభారతి

"నేనే విజయభారతిని" అంటూ చేతులు జోడించి నమస్కారం చేస్తూ.

పొడుగ్గా, లావుగా, నల్లగా వుంది ఆమె. కొంచెం కుంటుతున్నట్టు కూడా గ్రహించాను. "నల్లగా వున్నా ముఖంలో కళ వుంది" అనుకుంటూ ప్రతి నమస్కారం చేశాను విఐయిర్ బ్యాగు క్రిందపెట్టి.

ఆమె బ్యాగ్ అందుకుని లోపికి నడిచింది.

ఆమె వెనకనే ఇంట్లో ప్రవేశించిన నేను హాల్లోని ఓ పేముకుర్చీలో కూర్చుని బూటు లేసులు వదులు చేసుకున్నాను. హాలు చాల పరిశుభ్రంగా వుంది. తెల్లటి గోడల మీద జాతినాయకుల ఫోటోలున్నాయి. ఓ మూల ఉన్న టేబిలుమీద ఫిలిప్సు రేడియో, టేబిలు లైటు, ఫ్లవర్‌వాజు వున్నాయి. ఫ్లవర్‌వాజ్‌లో అప్పుడే కోసినట్లున్న పూవులున్నాయి. నాలుగు పేముకుర్చీలు. ఓ టీపాయ్ వున్నాయి.

రెండు గుమ్మాలు. ఒక గుమ్మం ఇంటి లోపలికని తెలుస్తూనే వుంది. ఇంకో గుమ్మం బహుశా ప్రక్కగదికి అయివుంటుంది. గుమ్మాలకు, కిటికీలకూ అందమైన కర్టెన్లున్నాయి. రెండు కిటికీల మధ్యనున్న చిన్న గూడులో అందమైన రాధాకృష్ణుల విగ్రహం, దాని ఎదురు గోడకున్న షెల్ఫులో చిన్నపుస్తకాలు!

'ఇల్లంతా శుభ్రంగా, ప్రశాంతంగావుంది, విజయభారతి మనస్తత్వం లాగే' అనుకుంటూండగా విజయభారతి వచ్చింది కాఫీ కప్పుతో.

"రాజారావు నేనే అయివుంటానని ఎలా అనుకున్నారు?" అని అడిగాను కాఫీకప్పు అందుకుంటూ.

"వెరీసింపుల్ ... మీరు తప్ప మరెవరూ రారు ఈరోజు!" అంటూ నవ్వింది ఆమె. నవ్వినప్పుడు బావుంది ఆమె. అదోరకమైన వింత అందం.

'ఈమెతో జీవితం పంచుకున్నాక ఈమె ఇంకా ఎక్కువ అందంగా కన్పించవచ్చు నాకళ్ళకి' అనుకున్నాను.

"వేడినీళ్ళు సిద్ధంగా వున్నాయి. స్నానం చెయ్యండి, టిఫిన్ చేస్తూ మాట్లాడుకుందాం" అంది ఆమె.

"స్నానం చేసేశాను ఇందాకే!" అంటూ ట్రెయిన్ ఎర్లీగా రావడం, నేను క్రిష్ణలో స్నానంచేసి గుడికెళ్ళిరావడం చెప్పాను.

"బలేవారే, రైలు ముందుగా వచ్చిందని నదికి వెళ్ళారా?" అంటూ నవ్వుతోంది ఆమె ... నవ్వితే అందంగానే వున్నట్టు కన్పిస్తూ.

ఇంట్లో ఆమె తప్ప మరెవరూ కన్పించక పోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమె తనవాళ్ళను గూర్చి ఉత్తరాలలో వ్రాయ లేదు. శంకరం ఇక్కడికి వచ్చి తిరిగి వచ్చినప్పుడూ తను నాకేం చెప్పలేదు.

నా ఆలోచనలను గుర్తించిన దానిలా "నేను ఒక్కదాన్నే వున్నాను ఈ ఇంట్లో... ప్రస్తుతం!" అంది ఆమె

"అలాగా! మీకు బంధువులూ, అప్పలూ. ..." అన్న ప్రశ్న అడగబోయి ఆగిపోయాను అడక్కుండా ఆ విషయాలు నెమ్మదిగా మాట్లాడుకోవచ్చు

"రండి మొదట టిఫిన్ తీసుకుందురు గానీ" అంది ఆమె లోపలి గదులలోకి బయల్దేరబోతూ.

"కొంచెం ఆగండి ... టిఫిన్ తరువాత చేస్తాము. మొదట .. నేను ... నేను మీకు నచ్చానా?... చెప్పండి!"

అన్నాను అంతసడన్‌గా ఎలా అడిగానా అని నాకే ఆశ్చర్యం కలిగింది.

ఒక్క నిముషం నిశ్శబ్దం తరువాత "ఇంత హటాత్తుగా అడిగితే ఎలా చెప్పనండీ!" అంది ఆమె కొద్దిగానవ్వి తలవంచుకుంటూ.

నిజమే! కొన్ని ప్రశ్నలకు హఠాత్తుగా జవాబులు లభించవు. బహుశా నేను చాలా మొరటుగా ప్రవర్తించి వుండవచ్చు, అంత సూటిగా అడగడంలో.

"అనుచితంగా ప్రవర్తించి వుంటే దయ చేసి మన్నించండి నా మొరటు ప్రశ్న మిమ్మల్ని బాధిస్తే అందుకు వెయ్యి క్షమాపణలు. నేను ఏదయినా అనుకుంటే దానిగూర్చి విజయమో, ఓటమో తేల్చుకునే వరకూ ఆగ లేను నామెంటాలిటీ అలాంటిది. మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనీ, మీతో నా జీవితానికి ఓ క్రొత్త అర్థాన్ని సంతరించుకోవాలనీ స్థిరనిశ్చయానికి వచ్చేశాను. ఈ విషయం అటో, ఇటో తెలిసేవరకూ నాకు తోచదు. బహుశా ఇది నాలోని వీక్‌నెస్ కూడా కావచ్చు!" అన్నాను.

ఆమె మౌనంగా నాకేసి చూస్తోంది.

"నన్ను గూర్చి మీకు నా ఉత్తరంలో, వ్రాసేశాను. మిమ్మల్ని గూర్చి సంపూర్ణంగా మీ వుత్తరాల ద్వారా తెలుసుకునేశాను. మనం పరస్పరం ఒకర్నొకరు చూసుకున్నాము ... మీకు నేను నచ్చానో లేదో తెలియాలి మొదట! నాది డేర్ అండ్ డెవిల్ నేచర్ అని మీరనుకుంటే క్షంతవ్యుడ్ని." అన్నాను మళ్ళీ.

"మీకు నేను నచ్చానా?" ఎదురుప్రశ్న వేస్తూ తలవంచుకుంది ఆమె

"నచ్చకపోవడం అనే ప్రశ్నేలేదు!" అన్నాను స్థిరంగా.

"ఏదైనా ఆవేశంలో మీరు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారేమో ? నేను కురూపిని ... అయినా ఒకరి జాలిని, సానుభూతిని మాత్రం భరించలేను బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి .. తాత్కాలిక ఉద్రేకాలలో తీసుకునే నిర్ణయాలు ఒక్కోసారి జీవితాల మీద దెబ్బ తీస్తాయి" అంది ఆమె తలవంచకునే

"ఎంతో ఆలోచించి తీసుకున్న నిర్ణయం నాది ఆవేశంలో తాత్కాలిక ఉద్రేకంలో నేను ఏలాంటి నిర్ణయాలూ తీసుకోను అదే నాలోని స్పెషాలిటీ ... మీ వ్యక్తిత్వం, విశాల భావాలూ, భావుక దృక్పథం నా మనసును ఏంతో ఆకర్షింపచేశాయి మీ అంతరంగిక సౌందర్యాన్ని వదులుకునేంత మూర్ఖుణ్ణి కాను. నేను మిమ్మల్ని ప్రేమించ దలచుకున్నాను, పెళ్ళి చేసుకుని జీవితం పంచుకో దలచుకున్నాను... ఇందులో ఆకర్షణ తప్పితే జాలి, సానుభూతి అనేవి లేవు"

అన్నాను సిగరెట్ పాకట్ తెరచి సిగరెట్ వెలిగించవచ్చో కూడదో'అని అనుమానిస్తూ.

"మీరు నిరభ్యంతరంగా సిగరెట్ కాల్చుకోవచ్చు. ఒక ప్రశ్న ... మన పెళ్ళయి కొంత కాలం గడచిపోయాక మీకు నా అనాకారితనం పై అసహ్యం కలిగితే ?"

విజయభారతి ప్రశ్నవిని నేను కొద్దిగా నవ్వాను, విల్స్ ఫిల్టర్ లాంగ్ సిగరెట్ వెలిగించుకుని పొగపీల్చి ఉత్సాహంగా వదిలిపెట్టాను.

"ఒక విషయం చెపుతాను వినండి. నాకు చిన్నతనం నుండీ బొగ్గు బళ్ళంటే మహా ఇష్టం. బొగ్గు రైళ్ళనూ, గూడ్సులనూ చూస్తూ ఎంతో ఆనందం అనుభవిస్తాను. బొగ్గు బండిని చూసి నేను పొందే ఆనందంలో మారవ వంతయినా పొంది వుండడు 'సెగ్ ఫ్రెడ్ ససూమే' బొగ్గు బండి మీద పద్యాలు వ్రాసినప్పుడు కూడా. అంత ప్రాణం నాకు బొగ్గు ఇంజనంటే.

ఈ మధ్య అందమైన డీజలు ఇంజన్లు, ఇంకా అందమైన ఎలక్ట్రిక్ ఇంజన్లూ వచ్చేశాయి...కానీ రాక్షసిలా కనిపించే స్టీం ఇంజను కలిగించే ఆహ్లాదం ఈ గ్లామరస్ డీజల్, ఎలక్ట్రిక్ ఇంజన్లు కలిగించవు. నాకు స్టీం ఇంజను కన్పించినంత అందంగా మరే వస్తువూ కన్పించదు ఈ ప్రపంచంలో.

ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే మన పెళ్ళయి కొంతకాలం గడిచాక మీ అంత



అందమైనవ్యక్తి ఈ ప్రపంచంలో మరెవరూ లేరని అన్పించవచ్చు ... 'ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్' అన్నారు అందుకే!"

"దయచేసి క్షమించాలి!" అంది ఆమె.

"ఎందుకని?" అన్నాను కంగారుగా. బహుశా ఆమెకు నేను నచ్చకపోయి ఉండవచ్చు.

"నేను విజయభారతిని కాను. నా పేరు రాధాదేవి. నేను విజయభారతి స్నేహితురాలిని. నిజంచెప్తున్నాను...నేను నా బావ కిషోర్‌ను ప్రేమిస్తున్నాను. నాబావకూడా దేవుడిలాంటి వ్యక్తే...మీలాగే! త్వరలో మా పెళ్ళి జరగబోతోంది కూడా...త్వరలో...ఇదంతా...'

"వాట్, వాట్ ఆర్‌యూ టెల్లింగ్?" అని అస్పష్టంగా అడగగలిగాను నేను దిగ్భ్రాంతిలోంచి.

"నేను ఇప్పుడు చెప్తున్నది నిజం. విజయభారతి నా స్నేహితురాలు. చాల అందమైనదీ, తెలివైనదీ. చక్కటి వ్యక్తిత్వం కలిగినదీ కూడా. ఆమె అందాన్ని చూసి ముందుకు వచ్చే వ్యక్తుల మనస్తత్వాలు తనకి నచ్చక తన వివాహ విషయంలో ఇలా నాటకం ఆడి తనకు తగిన వ్యక్తిని ఎన్నుకోదలచుకుంది ఆమె. ఈ నాటకంలో చివరివరకూ నిలబడి గెలిచిన వారు మీరు ఒక్కరే. విజయభారతి వాళ్ళ ఇల్లు ఈఇంటికి ఎదురుగా వున్న ఆరంగుల మేడే! ఆమె తండ్రి రిటైర్డు మేజిస్ట్రేటు. తల్లిదండ్రులకు ఒక్కతే కూతురు... తను బి.ఏ. లిటరేచరు...క్లాసులో పాసయింది."

రెండునిముషాలపాటు అచేతనంగా కూర్చుండిపోయాను. గుమ్మంలోంచి కన్పిస్తున్న ఎదుటిమేడ నన్ను వెక్కిరించినట్లు ఫీల్ అయానుకూడా. రాధాదేవిగా మారిన ఆమెను చూస్తుంటే నామీద నాకే కోపం వచ్చింది, నేనో పెద్ద ఫూల్‌ని అయినందుకు.

వంగి బూటు లేసులు బిగించుకున్నాను. ఆతరువాత లేచి నిలబడి నా ఎయిర్‌బ్యాగు అందుకున్నాను.

"క్షమించాలి రాధాదేవిగారూ...నేను వెళ్లిపోతున్నాను. గుడ్‌బై!" అంటూ రెండడుగులు వేశాను.

"మీరు ... మీరు ... నాకు నచ్చారు ! " కొద్దిగా కంపిస్తున్న మధురమైన కంఠస్వరం వినిపించింది

ప్రక్కకుతిరిగి చూశాను. కర్టెనుతొలగించి పట్టుకుని ప్రక్కగుమ్మంలో నిలబడివుంది ఒక యువతి ఆమె అందం చూసి నిజంగా ఆశ్చర్యపోయాను. ఎంతో అందమైన వాళ్ళు వుంటారని నాకు తెలుసు...కాని.. రాజస్థాన్‌లోని జైపూర్ ప్రాంతంలో ఇంత అందమైన వాళ్ళుంటారని విన్నాను తప్ప విజయవాడలో నాకు ఇంత అందం తటస్థపడుతుందని ఎప్పుడూ అనుకోలేదు నేను.

ఆమె పొడుగరికాదు, పొట్టీకాదు. గులాబీ రంగు శరీరచ్ఛాయ కలిగివున్న ఈమెను బహుశా బ్రహ్మదేవుడు మైక్రామీటరుతో





"గ్యాస్ట్రిక్టో" వాయుసంబంధమైన, తత్సంబంధిత జబ్బులను నయం చేయును.

మొదటి మోతాదు మందుతోనే దీని గుణం మీరు తెలుసుకొనవచ్చును నిరంతరము అజీర్ణంతో మీరు బాధపడుతూ, ఇతర రకములుగా చికాకుపడుతుంటే 'గ్యాస్ట్రిక్టో' మాత్రమే ఏకైక నివారణమార్గం. ఇందులో చక్కెర చేర్చక పోవడంవలన డయాబిటిక్ రోగులుకూడా వాడవచ్చును.

అజీర్ణము, ఛాతిలో నొప్పి, కడుపు నొప్పి, విరోచనాలు, నిస్త్రాణ, ఇతర కడుపులోని బాధలకు, కడుపులో, గుండెలో మంటకు, గ్యాస్ట్రిక్ చక్కటి నివారిణి కడుపుబ్బరము, ఊపిరి సలపకపోవడం, కుట్లు నొప్పి, మలబద్ధకం, ప్రేవులలో మంట, నిస్సత్తువ మొదలైన వాటికికూడా యిది సిఫార్సు చేయబడినది 'గ్యాస్ట్రిక్టో' సంచలనాత్మక బాధానివారిణి – గడియారము పనిచేయునట్లు మీ శరీరము నిరంతరము సక్రమంగా పనిచేయుటకు యిది తోడ్పడును. మొదటి మోతాదుకే 'గ్యాస్ట్రిక్టో' గుణమివ్వగలదని మేము హామీ నిస్తున్నాము.

వెల : 250 గ్రా. రు. 25/- ★ ప్రముఖ మందుల షాపులలోనూ, ఇప్పుడు 'గ్యాస్ట్రిక్టో' కాప్సూల్స్‌లో కూడా లభిస్తున్నవి.

100 కాప్స్యూల్స్ రు. 25/- 25 కాప్సుల్స్ రు. 8/-

జీవన్‌టోన్ ఏజన్సీలవద్దను లభించును. వి. పి. పి. తో ఇతర వివరములకు :

మెస్సర్స్. జీవన్‌టోన్ ప్రొడక్ట్స్. పి.బి. నెం. 880, 17/2, కెంబిడ్జిరోడ్, ఉల్సూరు, బెంగుళూరు-560008.

ఫోన్ : 568240.

ప్రతి సీసాతో ఉచితంగా ఒక బొమ్మల కేలెండరు తీసుకోండి.

కొలతలు పెట్టి సేకంగా సృష్టించి వుండాలి. ప్రతి ప్రబంధ కవీ గానీ ప్రతి కవీ వర్ణించే చంద్రబింబం లాంటి ముఖం అంటే ఈమెదే అయివుండాలి. అగుపిస్తున్న ఎత్తి పెదవుల వెనుక ముత్యాలనగ నలా మెరుస్తున్న తెల్లని దానిమ్మగింజలలాంటి పలువరుస, కోటేరులాంటి ముక్కు, చేపల కన్నులవంటి కన్నులు, విశాలమైన లలాటం, నొక్కుల జుట్టు కలిగియున్న ఈ యువతి నిజంగా అద్భుతసౌందర్యరాశి అనుకున్నాను.

లేత నీలంరంగు షిఫాన్ చీర, అదేరంగు జాకెట్టు ధరించి నీలిరంగు గాజులు, నీలిరాళ్ళ కమ్మలు, నీలిరంగుముక్కు, నీలిరాళ్ళవంకీ వుంగరం మొదలైనవి ధరించివున్న ఆమె దివినుండి భువికి దిగివచ్చిన అప్సరసలా వుంది.

అయితే ఆమె అందం, ఆమెముఖంలో ద్యోదకమవుతున్న అమాయకత్వం నాలో రేగిన కోపాన్ని ఏ మాత్రం తగ్గించలేకపోయాయి.

"స్వేరీ క్యుయిమాక్స్‌గా వచ్చిందన్నమాట! ఒరిజినల్ విజయభారతిగారా ... ఐయాం సారీ. అనాకారి అయిన ఓ గొప్ప యువతిని పెళ్ళిచేసుకోవాలనే నిశ్చయంతో నేను ఇక్కడికి వచ్చాను. కానీ నానిశ్చయంతో ఇన్నిలోపాలు వున్నట్లు తెలియదు. నేను వెళ్ళిపోతున్నాను... ఫూల్‌ని అయినందుకు." అన్నాను కోపంగా.

"లేదు.. మీరు వెళ్ళడానికి వీల్లేదు" అంది ఆమె ఒకడుగు ముందుకువేసి. ఆమె కళ్ళలో గిర్రున నీరు తిరగడాన్ని గమనించాను నేను.

ఆమె కన్నీరు చూశాక నాకూ ఏదో ఆవేదన కలిగింది. అయినా ఏదో పిచ్చి కోపం ఆవేదననూ, బాధనూ త్రొక్కిపెట్టింది.

"లేదు. నేను వెళ్ళాలి...వెళ్ళితీరాలి!" అని రెండడుగులు వేశాను.

"క్షమించండి ఒక్కపూట భోజనమైనా చేయకుండా మీరువెళ్ళిపోతే నేను జీవితాంతం బాధపడాల్సి వస్తుంది".

అంది రాధాదేవి బాధగా.

"అవును.. మీరు...మీరు ... యూ ఆర్ ఏ గ్రేట్ జంటిల్‌మెన్. మీరు కనీసం నాకో స్నేహితుడిగా అయినా ఉండిపోవాలి. మీరు మా ఆతిథ్యం తీసుకోకుండా వెళ్ళడానికి వీలులేదు...ప్లీజ్!" అంది విజయభారతి.

"దయచేసి ఈ ఒక్కరోజు ఆగండి. విజయనాళ్ళింట్లో మా బావగారు, మాఅమ్మ నాన్న ఉన్నారు. మీకు వార్ని పరిచయం చేయాలి. దయచేసి కూర్చోండి." అంది రాధాదేవి.

"రాధాదేవిగారూ! మిమ్మల్ని బాధిస్తున్నం దుకు అనేక క్షమాపణలు. నేను ఇక ఇక్కడ ఉండలేను" అంటూ ముందుకు నడిచాను.

వీధిలోకి వచ్చాక నాకు ఒక అనుమానం కలిగింది 'అనుమానం ... ప్రాణసంకటం' అనుకుని అనుమానం నివృత్తి చేసుకోడం కోసం మళ్ళీ ఇంట్లోకి అడుగులు వేశాను.

రాధాదేవి, విజయభారతి గబగబా ఎదురొచ్చారు రాధాదేవి ముఖంలో ఆనందం, భారతి అందమైన పెద్ద పెద్ద కన్నులలో ఆశ.

శంకరం ఓ పెద్ద నుపిడ్. వాడు ఇక్కడికి వచ్చినపుడు కనీసం సభ్యతకోసం అయినా కాస్త ఓపికగా ప్రవర్తించి వుండి వుంటే వాడి అంత అదృష్టవంతుడు మరొకడు వుండేవాడు కాదు.

"ఒక ప్రశ్న!" అన్న నా వైపు నిరాశగా చూశారు ఇద్దరూ.

"శంకరానికి వ్రాసిన ఉత్తరాలలోని భావాలూ, ఆశయాలూ ఎవరివి ?"

"నావే!" అంది విజయభారతి ఉత్సాహంగా.

అయితే ఆమె ఉత్సాహాన్ని నిరుత్సాహంగా మారుస్తూ "కృతజ్ఞతలు!" అంటూ వెనుతిరిగి వచ్చేశాను ... వారి అభ్యర్థనలను విన్పించుకోకుండా.

ఐదు నిముషాలపాటు నిలబడ్డా రిక్షాకానీ, ఆటోగానీ, టాక్సీగానీ ఏదీ రాలేదు అటుగా ఖాళీగా.

"కనీసం మా ఇంటికి వచ్చి ఓ కప్పు కాఫీ అయినా త్రాగివెళ్ళాలి మీరు" అంది విజయ భారతి నా వెనుకగా వచ్చి నిలబడి.

"దయచేసి మన్నించండి!" అన్నాను వెనక్కి తిరిగి చూడకుండానే.

"విసిగిస్తున్నందుకు మన్నించాలి మీకు అభ్యంతరం లేకపోతే మీతోపాటు రైల్వేస్టేషను వరకూ వస్తాను నేనుకూడా!" అంది ఆమె.

వెనక్కి తిరిగి నా వెనుకే నిలబడ్డ ఆమెను చూశాను-ఆమె కన్నులలోని అభ్యర్థన చూశాక కాదనలేకపోయాను.


"మీ యిష్టం" అన్నాను.

"మీ బ్యాగ్ ఇలా ఇవ్వండి నేను పట్టుకుంటాను ... కొంచెందూరం నడుస్తూ వెళ్దాము" అంది ఆమె చేయిచాచి ముందుకు వస్తూ.

మొదటసారి కొద్దిగా నవ్వాను ఆమెను చూసి.

"వద్దు నేనే పట్టుకుంటాను, వెళ్దాము పదండి" అన్నాను ముందుకు అడుగేస్తూ.

నెమ్మదిగా నడుస్తున్నాము రోడ్డమ్మట— విజయభారతి తన తన వివాహం విషయంలో చేసుకున్న నిర్ణయాలు, అలాంటి నిర్ణయాలు



## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్లు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL


## పెన్ ఫ్రెండ్

తీసకోవడానికి దోహదం చేసిన సంఘటనలు, తను రాధాదేవి సహకారం కోరి ఆమెను ఒప్పించడం మొదలైనవి చెప్తోంది తగ్గు స్వరంతో కానీ నాలో చలనం రావడంలేదు

ఏంత మా తమూ టాక్సీ ఒకటి ఎదుర యింది ఖాళీగా. దానిని ఆపి అందులో ఏక్కాము

"రాధాదేవి విజయభారతి కాదని తెలియగానే మీకెంత కంత నిరుత్సాహం ఆవహించింది?" అని అడిగింది ఆమె

ఈ ప్రశ్న నన్ను నేను ప్రశ్నించుకున్నాను అప్పటికీ సరయిన జవాబు తెలియ లేదు. రూపవతీ, విద్యావతీ, సంస్కారవతీ అయిన విజయభారతి నాలో ఎందుకు ఆసక్తి రేకెత్తించలేక పోయింది?

బహుశా నాలో అంతర్గతంగా ఉండే ఉడుకుమోత్తనం వలన కావచ్చు. లేదా తీసుకోక తీసుకున్న ఒక ఉదాత్తమైన నిర్ణయం ఇలా వీగిపోయినందువలన అయినా కావచ్చు మనసనేది రెండురకాల చొక్కాలు కాదు కదా ... ఒకటివిప్పి మరో చొక్కా తొడుక్కున్నట్లు ... ఓ అనాకారి యువతిని చేసుకోవాలని వచ్చి...అద్భుతసౌందర్యరాశి లభిస్తే ఆమెను చేసుకునేయడానికి?

"మీ ప్రశ్నకు సరయిన జవాబు చెప్పలేను నేను!" అన్నాను !

టాక్సీ రైల్వేస్టేషను చేరింది.


టిక్కెట్టు కొనేసి ప్లాట్‌ఫాం మీదికి వచ్చేశాను విజయభారతితో పాటు.

"ఏమండీ ... ఒక్కసారి మా ఇంటికి రండి...భోంచేసి మళ్ళీ వెంటనే వచ్చేద్దాము. నాకు ఆ తృప్తి అయినా మిగల్నివ్వండి. టాక్సీలో వెళ్ళి, టాక్సీలో వచ్చేద్దాము గంగా కావేరిలో కానీ తప్పినా జయంతి జనతాలో కానీ వెళ్ళిపోవచ్చు మీరు జర్నీ బోర్ లేకుండా !" అంది ఆమె.

నేను జవాబు చెప్పలేదు.

"దాదాపు మూడుగంటలు ఆలస్యంగా నడుస్తున్న థర్టీసెవన్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాం నంబరు మూడు మీదికి కొద్దినిముషాలలో రానున్నది" అంటూ అద్భుతమైన కంఠస్వరంతో తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషలలో అనౌన్స్‌మెంటు వినిపించడం మొదలుపెట్టింది.

# పాల్ నురుగల సైన్యం రావాలి! మురికిపై దాడిని చేయాలి!!




మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి!! మురికి జిడ్డు మరకలతో అవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.



మురికిని నాశనంచేసే కోట్లాది నురుగుల బుడగలు యిముడ్చుకున్నదే–పాల్ డిటర్జెంటు బిళ్ళ.

ఉత్పత్తిదారులు:
అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

Sista's UPL-25A 31-Tel


## పెన్ ఫ్రెండ్

మౌనంగా నే పెట్టె మూడవ నెంబరు ప్లాట్‌ఫాం మీదికి దిగాను.

"నాకు నచ్చిన వాళ్ళు ఎవరూ తటస్థ పడలేదు ఇంతవరకూ మిమ్మల్ని చూడగానే మీ భావాలన్నీ తెలుసుకోగానే మీరు తప్ప మరెవరూ మీలా వుండరని గ్రహించాను. మీ మీద నమ్మకం, ఇష్టం కలుగుతున్నాయి నాకు. మీరు నాకోసం మీ నిర్ణయాన్ని మార్చుకోలేరా?" అని దీనంగా అడిగింది ఆమె.

"క్షమించండి!" అన్నాను ముక్తసరిగా. అయితే ఆమె డబుల్ నెగటివ్‌ను మాత్రం మనసులోనే అప్రిషియేట్ చెయ్యకుండా వుండలేకపోయాను. చాలా పెద్ద పరిచయం లేనే నన్ను వలచి వాళ్ళతో జీవితం పంచుకోవడానికి ఇష్టపడటం అంటే సామాన్యమైన విషయం కాదు.

"కనీసం అప్పుడప్పుడు ఉత్తరాలయినా వ్రాస్తూంటారా?"

"చెప్పలేను!"

"బహుశా ఇంకేను పెళ్ళి అనే విషయంలో ఆసక్తి చూపకపోను. నాలోని యవ్వనం తాలూకు స్పిరిట్‌ను మరి ఏ విషయాలపైన అయినా మళ్ళించి సఫలం చేస్తాను. ఆగాకే!" అంది ఆమె.

నాలో సంఘర్షణ ప్రారంభం అయింది అప్పుడు.

ఒక జీవితాన్ని నిరాశాపూరితం చెయ్యబోతున్నానా? అనే అనుమానంలో పడ్డాను నేను. ఆ సెన్సేషన్ నాకూ బాధగానే వుంది.

బుస్సునటు కీచుగా అరుస్తూ, బుసలు పెడుతూ, ఆవిరి వదులుతూ, అందంగా వేగంగా వచ్చి నెమ్మదిగా ఆగింది ముప్ఫైనాలుగా ఎక్స్‌ప్రెస్. అట్టే రద్దీగా లేని ఓ రిజర్వేషన్ కంపార్ట్‌మెంటులో ఎక్కి ఖాళీగా వున్న ఓ సీటులో ఎయిర్‌బ్యాగు పడేసి క్రిందికి దిగవచ్చాను.

రైలు చాలాసేపు ఆగిపోయింది కలకత్తా నుండి బొగ్గు ఇంజన్‌తో నడచి వచ్చాక ఇక్కడ్నుండి ఎలక్ట్రిక్‌తో నడుస్తుంది ఈ రైలు మద్రాసు వరకూ.

ఆమెను నేనూ, నన్ను ఆమె చూసుకుంటూ మౌనంగా నిలుచుండి పోయాము చాలాసేపు

నాకు బాగా ఆకలిగా వుంది. "ఇద్దరం కలిపి రైల్వేకాంటీన్‌లో టిఫిన్ చేసివున్నా బావుండేదే ?" అనుకున్నాను. ఆ లోపు రైలు బయల్దేరుతున్నట్లు కూత పెట్టనే పెట్టింది, అనౌన్సుమెంటు ప్రారంభం అయింది.

"గుడ్‌బై !" అంటూ కంపార్టుమెంటులోకి ఎక్కి తలుపువద్ద నిలబడ్డాను. కానీ సంఘర్షణ నా బుర్రను గందరగోళంగా తయారు చేస్తోంది.

రైలు కదిలింది మెల్లిగా...కళ్లనుండీ కారిపోతున్న కన్నీటిని తుడుచుకోకుండా నన్నే చూస్తోంది ఆమె అచేతనంగా నిలబడి.

ఉవ్వెత్తుగా లేచాయి సంఘర్షణా తరంగాలు నా మనసులో. రైలు వేగం అందుకుంది.. కొన్ని క్షణాలు గడిచాయి.

సందేహించకుండా వేగం పుంజుకుంటున్న రైల్లోంచి ప్లాట్‌ఫాం మీదికి ఒక్కదూకు దూకాను.

అదృష్టం ... క్రిందపడి మూడుసార్లు పొర్లినా, ఓ స్థంభాన్ని తాకి ఆగినా పెద్ద దెబ్బలేమీ తగలలేదు నా బట్టలు బాగా నలిగిపోయి దుమ్ముకొట్టుకు పోయాయి.

లేచి నిలబడి కాళ్ళూ చేతులూ సవరించుకుంటున్న నన్ను ఎవరో తిడుతున్నారు స్వచ్ఛమైన ఇంగ్లీషులో.

అంతలో వేగంగా పరిగెత్తుకు వచ్చిన విజయభారతి పబ్లిక్ ప్లాటుఫారం మీద అంత సందిలో లతలా పెనవేసుకుపోయింది నన్ను. అదే క్షణాలలో అవతలి ప్లాట్‌ఫాం మీదకు దూసుకు వస్తున్న డీజిలు ఇంజను రైలు నా కండ్లకు అద్భుతంగా కన్పించింది. ఆమె శరీరస్పర్శ నన్ను పులకరింప చేయడమేకాదు, ఆనందలోకాలలో విహరింపజేసింది కొన్ని క్షణాలపాటు.

విచిత్రంగా చూస్తున్న అనేక జతల కంటి చూపులను దాటుకుంటూ మెట్లెక్కి స్టేషన్ వెనుక త్రోవమ్మట దిగి గాంధీ హిల్ రోడ్డులోకి వచ్చాము. టాక్సీ సులభంగానే దొరికింది.

నన్ను జాగ్రత్తగా టాక్సీలో కూర్చోబెట్టి, నా ప్రక్కనే కూర్చుంది విజయభారతి, డ్రయివర్‌కు ఎక్కడికి వెళ్లాల్సిందీ చెప్పి. ఆమె నా చేయి వదలడంలేదు ... ఎక్కడ పారిపోతానో అని ఆమె భయం కావచ్చు

ఆమె స్పర్శతో నా మనసంతా ఉల్లాసంగా వుంది.

"ఐయాం ఏ లక్కీ గర్ల్" అంది ఆమె.

"ఐయాం ఆల్సో ఏ లక్కీమాన్" అనుకున్నాను నా చేతిని పట్టుకున్న ఆమె మృదువైన చేతులను మరో చేత్తో స్పర్శించి ఆనందం అనుభవిస్తూ.

"ఏమండీ, మీ బ్యాగ్ ?" అంది ఆమె కంగారుగా, హఠాత్తుగా.

ఆమె చేతి వ్రేళ్ళ స్పర్శలో ఆనందం అనుభవిస్తున్న నాకు ఆమె కంగారు వెంటనే అర్థంకాలేదు టాక్సీ అప్పటికే చాల దూరం వచ్చేసింది.

"డ్రయివర్ ! కారును ఆపి వెనక్కి త్రిప్పండి. మళ్ళీ స్టేషన్‌కు వెళ్లాలి !" అంది ఆమె.

ట్రాఫిక్ డిస్టర్బెన్సులో టాక్సీ వెనక్కి తిరగడానికి ఐదు నిముషాలు పట్టింది.

"కంపార్టుమెంటు నెంబరు గుర్తించుకుని వుంటే బావుండేది అయినా రిపోర్టు చేస్తాను ... ఏదో ఒక స్టేషనలో బ్యాగు తీసుకోవచ్చు రైల్వేవాళ్లు..."అంటూ ఏదో చెపుతోంది ఆమె నాకు అవేమీ విన్పించడం లేదు సరిగ్గా. నాకు తెలుస్తున్నది ... ఆమె చేతి వ్రేళ్ళ స్పర్శ సుఖం మాత్రమే. అయినా తేరుకుని అన్నాను ఇలా–

"ట్రెయిన్‌లోంచి దూకాలని ముందే తెలిసివుంటే కంపార్ట్‌మెంటు నంబర్ నోట్ చేసుకుని వుండేవాణ్ణి. అయినా వెధవ బ్యాగ్ పోతే పోయింది...అద్భుతమైన నిధి దొరికింది నాకు."

ఆమె నా చేతిని ముద్దు పెట్టుకుంది సంతోషంగా.

టాక్సీ స్టేషను వద్ద ఆగింది. స్టేషనులోకి నడిచాము.

టి. యస్. యం. ని కలిసి నా బ్యాగ్ థర్టీసెవన్‌లో వెళ్ళిపోయిన విషయం తెలిపాము.

"ఎలాపోయింది, అసలు మీరెందుకు దిగేశారు ? ఏ కంపార్టుమెంటు ?" అని మహా నిర్లక్ష్యంగా అడుగుతూ నిదానంగా సిగరెట్ వెలిగించుకున్నాడు ఆయన.

ఒళ్ళు మండింది నాకు. నాకన్నా ఎక్కువ కోపం వచ్చిందేమో విజయభారతికి వెలుపలి నుండీ గదిలోకి వచ్చింది విసుగ్గా. వచ్చి నా ప్రక్కన నిలబడి కంపార్టుమెంటు రంగు, ఆ కంపార్టుమెంటు ట్రెయిన్‌లో ఆందానుగా ఎక్కడవున్నదీ, ఏ యిర్ బ్యాగు రంగూ వరుసగా చెప్పేసింది టకటకా.

"యస్ మేడం..." అంటూ చకచకా రాసుకుని ఓ ఫోన్ అందుకుని చకచకా మాట్లాడడం మొదలు పెట్టాడు.

"ఓర్నీ, నీ దుంపతెగా !" అనుకున్నాను.

అందమైన ఆడపిల్లకిచ్చే విలువ, అందమైన మగవాడికి ఇవ్వడు ఏ వెధవాయీ!

'ఈ అందమైన అద్భుతమైన యువతిని నా ప్రక్కన చూసినప్పుడూ, ఈమే అసలు సిసలు 'విజయభారతి' అని తెలిసినప్పుడూ, శంకరం భావాలు ఎలా వుంటాయో ?' అన్న ఆలోచనలో పడ్డాను నేను, విజయభారతి చెయి పట్టుకుని స్టేషను వెలుపలికి నడుస్తూ.

(అయిపోయింది)

